తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి
ఆదివారం 16 ఆగష్టు 2026
పేజీలు : 8
Follow :



తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా

# తీర్చిదిద్దడమే లక్ష్యం

**యువతకు నాణ్యమైన విద్య..**

**ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు**

**మహిళల ఉచిత ప్రయాణంతో రూ.326.73 కోట్ల ఆదా**

- ❍సబ్ టైటిల్స్‌రైతు సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం
- ❍2047 నాటికి రూ.3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
- ❍ఖమ్మం జిల్లాలో 2.49 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్
- ❍తొలి విడతలో 16,243 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- ❍10,396 ఇళ్ల నిర్మాణం పూర్తి.. రూ.454.97 కోట్ల ఆర్థిక సాయం
- ❍సాగునీటి ప్రాజెక్టులతో 1.38 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు
- ❍మున్నేరు వరదల నియంత్రణకు రూ.525.36 కోట్లతో రక్షణ గోడ
- ❍మహిళా సంఘాలకు భారీగా రుణాలు..
- ❍ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం
- ❍పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణకు ప్రత్యేక చర్యలు
- ❍విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు.. ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు

**ఖమ్మం, ఆగస్టు 15 (జనంసాక్షి):** 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రైతు భరోసా, రుణమాఫీ, రైతుబీమా పథకాల ద్వారా జిల్లాలో వేలాది మంది రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి వ్యవసాయం, ఆయిల్‌పామ్, సూక్ష్మ నీటిపారుదలపై రైతులకు శిక్షణ, రాయితీలు అందిస్తున్నామని చెప్పారు. విద్యారంగంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందని, ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రూ.200 కోట్ల చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాలు చేపడుతున్నామని వెల్లడించారు. వైద్యంలోనూ ఆధునిక సదుపాయాలను కల్పిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. సాగునీటి మిగతా 19లో







## అర్థ సంవత్సరం గడిచినా పాత యూనిఫామేనా!?

- ❍పంద్రాగస్టుకు కొత్త యూనిఫాం కోసం పేద విద్యార్థుల ఎదురుచూపులు
- ❍యూనిఫాం పంపిణీలో జాప్యంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల అసంతృప్తి
- ❍ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించాలని డిమాండ్

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి)** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు కొత్త యూనిఫాంల పంపిణీలో జాప్యం కొనసాగడంపై తల్లిదండ్రుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా నేటికీ పలుచోట్ల విద్యార్థులు గతంలో అందించిన యూనిఫాంలతోనే పాఠశాలలకు హాజరవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో వందలాది మంది పేద విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వం కొత్త యూనిఫాంలు అందిస్తుందనే ఆశతో విద్యార్థులు ఎదురుచూస్తుండగా, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్త దుస్తులతో పాఠశాలలకు హాజరవుతామని భావించిన వారి ఆశలు నెరవేరలేదని తల్లిదండ్రులు చెబుతున్నారు.

**కొలతల సేకరణలో జాప్యమే కారణమా?**

విద్యార్థుల కొలతల సేకరణ, యూనిఫాంల తయారీ, పంపిణీ ప్రక్రియలో సమన్వయ లోపం కారణంగానే జాప్యం జరుగుతోందా అనే సందేహాలను తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు పాఠశాలల నుంచి మిగతా 19లో

## స్కూల్ బస్ ఢీకొని 21 నెలల చిన్నారి మృతి



**రామన్నపేట, ఆగస్టు 15 (జనంసాక్షి):** రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామంలో శనివారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. స్కూల్ బస్సు కింద పడి 21 నెలల చిన్నారి మృతి చెందింది. గ్రామానికి చెందిన ఈర్లపల్లి మురళి తన పెద్ద కుమార్తె ఈర్లపల్లి శ్రేష్ఠజ్ఞ మాన్సిని బస్సు ఎక్కించేందుకు తీసుకరాగా.. అదే సమయంలో చిన్న కుమార్తె ఈర్లపల్లి అభిజ్ఞశ్రర బస్సు సమీపానికి వచ్చింది. ఆ సమయంలో బస్సు డ్రైవర్ వాహనాన్ని ముందుకు తీసేయడంతో బస్సు చిన్నారిపై నుంచి వెళ్లడంతో ఆమెకు తీవ్ర గాయాలు సంభవించి అక్కడికక్కడే మృతి చెందింది. ఘటనపై ఫిర్యాదు మేరకు రామన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గిరిజన అభివృద్ధికి ఐటీడీఏ బహుముఖ కృషి

**విద్య, వైద్యం, ఉపాధి, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యం**

**80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఐటీడీఏ పీవో బి. రాహుల్**



**భద్రాచలం, ఆగస్టు 15 (జనంసాక్షి):** గిరిజనుల సర్వతో ముఖాభివృద్ధికి విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, మౌలిక వసతులు, సంస్కృతి పరిరక్షణ రంగాల్లో ఐటీడీఏ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజన విద్యార్థుల కోసం కెరీర్ గైడెన్స్, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఐఐటీ, ఎన్ఐటీ ప్రవేశాల్లో విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవలను బలోపేతం చేస్తూ బైక్ అంబులెన్స్‌లు, మొబైల్ మెడికల్ టీమ్‌లు అందుబాటులో ఉంచామన్నారు. గిరిజన మహిళలకు భద్రగిరి మార్ట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, యువతకు వివిధ వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. గిరిజన రైతులకు రైతు భరోసా, రైతు బీమా ద్వారా రూ.12.97 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. గిరిజన మ్యూజియం అభివృద్ధికి రూ.కోటి మంజూరైనట్లు తెలిపారు. ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. గిరిజన యువతలో ప్రతిభను ప్రోత్సహించేందుకు ముగ్గురు ప్రతిభావంతులకు రూ.1.10 లక్షల ఆర్థిక సహాయం అందించారు. మోతీకుమార్‌కు రూ.50 వేలు, ఉసం గ్రీష్మ, పూనెం రాకేష్‌లకు రూ.30 వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌డీసీ ఆనంద్‌కుమార్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఆర్‌సీవో అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు

**స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ, సంక్షేమ ఫలాలు, అభివృద్ధితో అశ్వారావుపేటను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుదాం: ఎమ్మెల్యే జారె**




**అశ్వారావుపేట ఆగస్టు15,(జనంసాక్షి):** అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని భక్తిశ్రద్ధలతో ఆలపించారు. ఈ వేడుకల్లో నియోజకవర్గంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు సాధించిన ప్రగతిపై ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి సందేశాన్ని అందించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని విధుల్లో మిగతా 19లో



## తుంగతుర్తి లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తుంగతుర్తి ఆగస్టు 15 (జనంసాక్షి)**



తుంగతుర్తి మండల కేంద్రంలో శనివారం ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి దేశ స్వాతంత్రం రావడానికి మన దేశ నాయకులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేలు, జూనియర్ సివిల్ కోర్టు లో జడ్జి మొహమ్మద్ గౌస్ పాషా, స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ ఉపేందర్ రావు, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దయానంద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చలపతి తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు, సర్పంచులు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.



హుజూర్ నగర్ మండలంలోని శ్రీనివాసపురం గ్రామపంచాయతీ ఆవరణలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## కోదాడ కోర్టులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కోదాడ టౌన్ ఆగస్టు 15 ( జనం సాక్షి );**

కోదాడ పట్టణంలోని కోర్టు ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సీనియర్ సివిల్ జడ్జి సురేష్ ముఖ్య అతిథిగా హాజరై, జూనియర్ సివిల్ జడ్జిలు భవ్య, ఉమర్‌లతో కలిసి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తులు మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల కృషి ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ ఈ వేడుకలను జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. మహనీయులు చూపిన బాటలో నడుస్తూ రాజ్యాంగ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహా రావు, సెక్రటరీ రామకృష్ణ, కె.వి.రావు, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.



## పెద్దవూరలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం

### అలరించిన జాతీయ జెండా ఆవిష్కరణలు



**పెద్దవూర ఆగస్టు 15 (జనంసాక్షి)**

పెద్దవూర మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎంతో ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తమ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందితో పాటు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## మరణించిన మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం




**తుంగతుర్తి ఆగస్టు 15 (జనంసాక్షి)**

తుంగతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో తమతో చదువుకున్న బాల్యమిత్రుడు మండల కేంద్రానికి చెందిన బొంకురి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యానికి మరణించారు, దీంతో తాము వార్డుమిత్రుడి కుటుంబానికి అండగా ఉన్నామంటూ ముందుకు వచ్చి 75 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు (1986-87) పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఈ మేరకు శనివారం మరణించిన బాల్య మిత్రుడు ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు ఎర్ర హరికృష్ణ, చిత్తలూరు యాదగిరి, కటకం వెంకన్న, పప్పుల వెంకన్న, కటకం వెంకటేశ్వర్లు, ఒరుగంటి సుభాష్ తదితరులు పాల్గొన్నారు



హాలియా పట్టణం, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గారి క్యాంప్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసిన నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గారు.

జనంసాక్షి ,హాలియా



## అన్నపురెడ్డిపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి)**

అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఊరూరా, వాడవాడలా జాతీయ జెండాలు రెపరెపలాడగా, దేశభక్తి నినాదాలతో పండుగ వాతావరణం నెలకొంది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ స్వర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిషత్ అధికారి రాజేశ్వరి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు సీట్లు, పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఘన సన్మానం

### 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకం

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 15 (జనం సాక్షి)**



అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 500కు పైగా మార్కులు సాధించిన సందర్భంగా శనివారం ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్సా వెంకటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. 600 మార్కులకు గాను 541కు పైగా మార్కులు సాధించిన విద్యార్థి ఎం. వేణునాథ్‌ను పర్సా వెంకటి శాలువాతో సత్కరించి రూ.10 వేల నగదు బహుమతిని అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు రాబోయే రోజుల్లో ఉన్నత చదువులు అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పర్సా వెంకటి ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పర్సా వెంకటిని సత్కరించారు. కార్యక్రమంలో చల్ల వెంకట్రావు, జమలయ్య, వడ్డేబోయిన చెన్నారావు, పూర్ణ, సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించారు.

# ఖమ్మం అభివృద్ధి అంటే.. అజయ్ కుమార్

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 15 (జనంసాక్షి)**
ఖమ్మం అభివృద్ధి పేటెంట్ పువ్వాడ అజయ్ కుమార్‌కే దక్కుతుంది.బీఆర్ఎస్ నేతలు ఆర్జేసీ కృష్ణ, బచ్చు విజయ్ కుమార్‌ఖమ్మం నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు ఆర్జేసీ కృష్ణ, మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్ అన్నారు. పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని మరే నాయకుడైనా తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తే అది హాస్యాస్పదంగా ఉంటుందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యంగా ఖమ్మం నియోజకవర్గంలో పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నగర రూపురేఖలను గణనీయంగా మార్చాయని వారు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని స్థాయిలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి వసతులు, విద్యుత్ మౌలిక వసతులు, పార్కులు, ప్రభుత్వ భవనాలు, జంక్షన్ల అభివృద్ధి, నగర సుందరీకరణ తదితర పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఖమ్మం నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పలు సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేశారని అన్నారు. మున్నేరు పరివాహక ప్రాంతం, వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక వసతుల మెరుగుదలతో పాటు నగర ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించే దిశగా పలు చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. ఖమ్మం నగర అభివృద్ధిలో దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేపట్టిన పనులు నేటికీ ప్రజలకు కనిపిస్తున్నాయని అన్నారు.

**గత ప్రభుత్వ పనులను తమ ఖాతాలో వేసుకోవడం సరికాదు**
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై, ప్రారంభమై, నిర్మాణం పూర్తయిన అభివృద్ధి పనులను ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు తామే చేపట్టినట్లుగా ప్రచారం చేసుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. ఏ పని ఎప్పుడు మంజూరైంది, ఎప్పుడు ప్రారంభమైంది, దానికి నిధులు ఎవరి ప్రభుత్వ హయాంలో కేటాయించబడ్డాయి, ఎవరి హయాంలో పనులు పూర్తయ్యాయనే వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయని అన్నారు.
అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలు, పరిపాలనా అనుమతులు, నిధుల కేటాయింపులు, టెండర్లు, పనుల పురోగతి వంటి అంశాలను పరిశీలిస్తే వాస్తవాలు ప్రజలకు స్పష్టంగా తెలుస్తాయని తెలిపారు. చరిత్రను మార్చే ప్రయత్నాలు చేసినంత మాత్రాన వాస్తవాలు మారవని అన్నారు.

**ఖమ్మం రూపురేఖలు మార్చిన పువ్వాడ అభివృద్ధి**
గతంలో అస్తవ్యస్తంగా ఉన్న ఖమ్మం నగరాన్ని ప్రణాళికాబద్ధమైన అభివృద్ధితో ఆధునిక నగరంగా తీర్చిదిద్దేందుకు పువ్వాడ అజయ్ కుమార్ కృషి చేశారని వారు తెలిపారు. అనేక రంగాల్లో జరిగిన అభివృద్ధి ప్రజల కళ్లముందే ఉందన్నారు.
ఖమ్మం నగర అభివృద్ధికి మాత్రమే కాకుండా నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లోనూ రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సమస్యల పరిష్కారానికి పువ్వాడ అజయ్ కుమార్ అందుబాటులో ఉండేవారని తెలిపారు.
ఖమ్మం అభివృద్ధిపై ఎవరు ఎంతగా ప్రచారం



చేసుకున్నా, ప్రజలు తమ కళ్లతో చూసిన అభివృద్ధిని మరచిపోలేరని బీఆర్ఎస్ నేతలు అన్నారు. అభివృద్ధి పనులు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కనిపించేలా ఉండటం వల్లే పువ్వాడ అజయ్ కుమార్‌కు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయ లబ్ధి కోసం ఇతరులు తమ ఖాతాలో వేసుకోవడం మానుకోవాలని హితవు పలికారు. ఖమ్మం అభివృద్ధికి ఎవరు ఏం చేశారో ప్రజలకు తెలుసని, ప్రభుత్వ రికార్డులు అందుకు ఆధారమని స్పష్టం చేశారు. ఖమ్మం అభివృద్ధి చరిత్రలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పనులకు, వాటి అమలులో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన కృషికి ప్రత్యేక స్థానం ఉంటుందని ఆర్జేసీ కృష్ణ, బచ్చు విజయ్ కుమార్ అన్నారు. ప్రచారంతో చరిత్రను మార్చలేరని, వాస్తవ అభివృద్ధిని ప్రజల నుంచి దాచలేరని స్పష్టం చేశారు.







## ప్రతిభావంతులైన విద్యార్థులకు చిరు బహుమతులు

### మండల టాపర్లను అభినందించిన 3వ వార్డు మెంబర్ సోమల్ల కరుణాకర్

**తుర్కపల్లి, ఆగస్టు 15:( జనంసాక్షి)**
80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పడాల హైస్కూల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తుర్కపల్లి 3వ వార్డు మెంబర్ సోమల్ల కరుణాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన తాటికొండ వైష్ణవి (తండ్రి: బాలరాజు), మండల స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించిన షేక్ నాజియా (తండ్రి: ఇంతియాజ్)లను అభినందించారు.అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించిన పోకనాటి గౌతమి (తండ్రి: వీరబాబు)ను సైతం అభినందించారు.విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో సోమల్ల కరుణాకర్ తన వంతుగా చిరు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా తోటి విద్యార్థుల్లో కూడా చదువుపై ఆసక్తి, పోటీతత్వం పెరుగుతుందని అన్నారు.

# త్రివర్ణ పతాకాలతో మారుమోగిన పట్టణం

## హుజూర్‌నగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హుజూర్‌నగర్, ఆగస్టు 15 (జనంసాక్షి) :**
పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పలు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. హుజూర్‌నగర్ పట్టణం మొత్తం త్రివర్ణ పతాకాలతో కళకళలాడింది.

**వివిధ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ**
శనివారం ఉదయం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలుతో పాటు కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ, పలు పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు.
ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, సిబ్బంది జాతీయ గీతం ఆలపించి అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల సేవలను కొనియాడారు.

**పాఠశాలల్లో సాంస్కృతిక సంబరాలు**
పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు జాతీయ పతాకావిష్కరణ చేసి దేశభక్తి గీతాలు, ఉపన్యాసాలు, నృత్యాలు, డ్రిల్‌లతో అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను విద్యార్థులకు వివరించారు.

**తిరంగా ర్యాలీతో జాతీయ భావజ్వాల**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయ అధికారులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ప్రజలు ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.
ప్రతి ఒక్కరూ చేతిలో జాతీయ జెండా పట్టుకొని రోడ్లపై ర్యాలీగా బయలుదేరి "భారత్ మాతాకీ జై", "జై హింద్" నినాదాలతో దేశభక్తిని చాటారు. యువత, విద్యార్థులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణ ప్రధాన రహదారుల వెంట సాగిన ర్యాలీ ప్రజలను విశేషంగా ఆకర్షించింది.
ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుకుంటూ, రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుల ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పలు పార్టీల నాయకులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.







## అక్షర స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తుర్కపల్లి ఆగస్టు 15: ( జనం సాక్షి)**
తుర్కపల్లి, ఆగస్టు 15: అక్షర అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ జంగిటి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, మంచి పౌరులుగా ఎదిగి దేశ సేవ చేయాలి" అని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని సూచించారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ఉపన్యాసాలతో ఆకట్టుకున్నారు. క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరెస్పాండెంట్ శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సంతోష్ కుమార్, బింగి క్రిష్ణ, ఉపాధ్యాయినులు సంతోషి, రాధ, రామలీల, లత, ఉష శ్రీ, శ్రావణి, సంగీత, సుప్రియ, శిరీషతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మిమూకమామిడి గ్రామ పంచాయతీ పరిధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు కష్టపడి చదివి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.దేశభక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ, పెద్దల గౌరవం, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కృషి చేయాలి

### అశ్వాపురం కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అశ్వాపురం, ఆగస్టు 15 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఓరుగంటి వీరయ్య భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతం అనంతరం జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛను అనుభవిస్తున్నామని, వారి త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా వారు సాధించిన స్వాతంత్ర్య విలువలను కాపాడుకోవడం నేటి తరానికి అసలైన బాధ్యత అని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఊసా అనిల్ కుమార్, బూరెడ్డి వెంకటరెడ్డి, వేములపల్లి రమేష్, లంకమల్ల కొండలరావు, మచ్చ నరసింహారావు, కుంజా జాను తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## కల్లూరులోఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కల్లూరు ఆగస్టు 15(జనం సాక్షి)** కల్లూరు మండలం లోని ప్రజలు.భారతదేశ 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. కల్లూరు సబ్ కలెక్టర్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మారెళ్లపాడు పైప్‌లైన్ పనులకు తొలగిన అడ్డంకి

### భూ నిర్వాసితులతో చర్చలు సఫలం.. త్వరలో తుమ్మలచెరువుకు గోదావరి జలాలు..

**అశ్వాపురం, ఆగస్టు 15 (జనంసాక్షి):** భూ నిర్వాసితుల సమస్యలతో నిలిచిపోయిన మారెళ్లపాడు పైప్‌లైన్ పనులకు ఎట్టకేలకు మార్గం సుగమమైంది. బీఆర్ఎస్ మండల నాయకుల చొరవతో భూ నిర్వాసితులు, ఇరిగేషన్ అధికారుల మధ్య జరిగిన చర్చలు సఫలం కావడంతో ఆదివారం నుంచి పనులు పునఃప్రారంభం కానున్నాయి. పనులు పూర్తయితే తుమ్మలచెరువుకు గోదావరి జలాలు చేరి వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. మారెళ్లపాడు పైప్‌లైన్ కోసం 19 మంది రైతులు 2.36 ఎకరాల భూమిని కోల్పోతున్న నేపథ్యంలో, తమకు అందాల్సిన నష్టపరిహారంపై స్పష్టత లేకపోవడంతో పనులను అడ్డుకుంటున్నామని రైతులు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కందుల కృష్ణార్జునరావు ఆధ్వర్యంలో నిర్వాసితుల బృందం ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించింది.

రైతులతో చర్చించిన సీఈ.. రెండు మూడు రోజుల్లో ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసి, 90 రోజుల్లో నష్టపరిహారం చెల్లిస్తామని, ప్రస్తుత పంటకు కూడా పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పైప్‌లైన్ పరిధిలోని కుంటలకు నీరు అందేలా ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. అధికారుల హామీతో రైతులు పనులకు అంగీకరించారు.పనులు వేగంగా పూర్తి చేసి ఈ నెలాఖరులోగా తుమ్మలచెరువుకు గోదావరి జలాలు చేర్చే లక్ష్యంతో ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, ఈఈ తెల్లం వెంకటేశ్వరరావు, డీఈ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతి నిధులు, భూ నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.







## స్వాతంత్ర్య స్ఫూర్తితో ఐక్యతకు పిలుపు

### గొందిగూడెం గ్రామపంచాయతీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అశ్వాపురం ఆగస్టు 15 (జనంసాక్షి):** గొందిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ కే. గంగయ్య, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, యువత, అంగన్వాడీ టీచర్లు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. జాతీయ స్ఫూర్తిని చాటుతూ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

**భారతదేశ 80వ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ**



**త్యాగమూర్తుల త్యాగాలను స్మరించుకుంటూ కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మన కార్యాలయం మనందరి కార్యాలయం లో మాజీ ఎంపిపి దూదిపాల రేఖా రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. వారివెంట డిసిసి ప్రధాన కార్యదర్శులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మేకల రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ సంఘాల ముఖ్య నేతలు తదితరులు ఉన్నారు.**

జనంసాక్షి, కొండమల్లేపల్లి.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బూర్గంపహాడ్, ఆగస్టు 15 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీ కార్యాలయాలతో పాటు విద్యాసంస్థల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.ఆర్.కె.వి. ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జమలా రెడ్డి జెండా ఆవిష్కరించగా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మేడా ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. సొసైటీ కార్యాలయంలో బిక్కసాని శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించగా, సొసైటీ డైరెక్టర్, సీఈఓ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జెండాలను ఆవిష్కరించారు. ఉపసర్పంచులు, కార్య దర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు జాతీయ జెండాలను ఆవిష్కరించగా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**న్యూసెంచరీ పాఠశాలలో ఆకట్టుకున్న ర్యాలీ**

మండల కేంద్రంలోని న్యూసెంచరీ పాఠశాలలో వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా కరస్పాండెంట్ పాషా ఆధ్వర్యంలో విద్యార్థులను జాతీయ నాయకుల వేషధారణలో అలంకరించారు. విద్యార్థులు ప్రధాన కూడలిలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. జాతీయ నాయకుల వేషధారణలో ఉన్న చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెంలోని శాంతి విద్యానికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ గోడపర్తి రాంబాబు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. చైర్మన్ సునీత, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**- సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా వేడుకలు.**

బూర్గంపహాడ్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఎంఈఓ కె. వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యకారిణి సభ్యులు వై. వెంకటేశ్వర్లు (వైవీ), కార్యదర్శి పొదిల హిమవంతు, సహకారదర్శి ఓరుగంటి సురేష్‌కుమార్, శ్రీనివాసరావు, పాఠశాల కమిటీ సభ్యురాలు గౌరీ మాధవి, ఆచార్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, హితైషులు పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలాపనతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.











## నాటి అమరుల త్యాగాలే నేటి స్వాతంత్ర్య ఫలాలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
నాటి అమరుల త్యాగాలే నేటి స్వాతంత్ర్య ఫలాలు అని జిల్లా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల గండూరి బ్రదర్స్ వద్దభారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.అమరులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నో ఏళ్లుగా వినియోగదారులకు నమ్మకమైన సేవలను అందిస్తున్న గండూరి బ్రదర్స్ షాపింగ్ మాల్ లో జంట్స్ కొరకు అన్ని ప్రముఖ కంపెనీల కలెక్షన్స్ తో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంతాల వినియోగదారులు ఈ అవకాశంను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి మొరిశెట్టి కోటేశ్వరరావు, సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, కర్నాటి సురేందర్, ఈగ వెంకటేశ్వర్లు, యాదగిరి, దూలం నగేష్, మధు, గండూరి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని నిర్మల హాస్పిటల్ రోడ్డు గాయత్రి టవర్స్ లో గల సూర్యాపేట సెంట్రింగ్ యూనియన్ కార్యాలయంలో శనివారం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ




సందర్భంగా ఆ సంఘ అధ్యక్షులు అధ్యక్షులు ఎస్ కె.రఫీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితమే నేటి మన స్వాతంత్ర్య సంబరమన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన, శ్రమించిన మహాత్ములందరినీ స్మరించుకుంటూ త్యాగధనుల ఆశయాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు నిమ్మల వెంకన్న, అధ్యక్షులు ఎస్ కె. మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు నక్కల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నర్సింగోజు రాంబాబు,కోశాధికారి ఎస్ కె.సిద్ధావలి,జాయింట్ సెక్రెటరీ బండారు సైదులు, కుసనోజు వెంకన్న, పొన్నం సైదులు గౌడ్,సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాత పాఠశాల జ్ఞాపకాలు.. నేటి విద్యార్థులకు ప్రోత్సాహం

### మల్లెలమడుగులో ఎస్ ఎస్ సి 2006-07 బ్యాచ్ స్ఫూర్తిదాయక కార్యక్రమం..

**అశ్వాపురం ఆగస్టు 15 (జనంసాక్షి):**
తాము చదువుకున్న పాఠశాలపై ఉన్న అభిమానాన్ని చాటుకుంటూ ఎస్ ఎస్ సి 2006?07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నేటి విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 2025?26 పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, షీల్డులు అందజేశారు. అశ్వాపురం మండల ప్రథమ ర్యాంక్ అక్షకు రూ.3,016, ద్వితీయ ర్యాంక్ సృజన శ్రీకి రూ.2,016, తృతీయ ర్యాంక్ రిషితకు రూ.1,516, నాలుగో ర్యాంక్ ప్రణయ్ తేజకు రూ.1,516 చొప్పున నగదు బహుమతులతో పాటు షీల్డులు అందించారు. పదో తరగతి విద్య పూర్తిచేసి 20 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఒకచోట చేరిన పూర్వ విద్యార్థులు తమ బాల్య జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తాము పొందిన ప్రోత్సాహాన్ని నేటి తరానికి అందించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచి, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టి నట్లు తెలిపారు. విద్యా ర్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యా లను సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో



పురమ సతీష్, చల్లంగి రాము, సామకూరి సాగర్, తులసి హేమాశ్రీ, గంధం బాలకృష్ణ, రెడ్డి రాజుల శ్రీకాంత్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండవీటి గోపితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు సహకరించారు.

## చేయూత పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోండి

### హలియా మున్సిపల్ కమిషనర్ కే రవీందర్ రెడ్డి

**హాలియా జనం సాక్షి ఆగస్టు 15**
జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం చేయూత పింఛన్ల కొరకుహాలియా మునిసిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. సమావేశాన్ని మునిసిపల్ కమిషనర్ శ్రీ కె. రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మరియు వార్డు అధికారుల పాల్గొనడం జరిగింది.కమిషనర్ శ్రీ కె. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత (గౌడుగుతన) కార్మికులు, చేనేత కార్మికులు, డయాలసిస్‌పై ఉన్న పేషెంట్లు, ఫిలేరియా (ఫైలేరియా) వ్యాధిగ్రస్తులు వంటి అర్హులైన వారు చేయూత పింఛనం కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇదే కాకుండా ఇప్పటికే దరఖాస్తు చేసినవారైన వారు కూడా ప్రభుత్వం విడుదల చేసిన కొత్త దరఖాస్తు ఫార్మ్ ను మళ్లీ పూరించి సమర్పించాలి అని హెచ్చరించారు. అందుకుగాను చేయూత పింఛన్లకు సంబంధించి కొత్త దరఖాస్తు ఫార్మ్ మరియు అన్ని అవసరమైన డాక్యుమెంట్స్‌ని ఆగస్టు 31, 2026 వరకు సమర్పించవలెని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ కోసం మునిసిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయబడినట్లు తెలియజేశారు.మునిసిపల్ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి కోరారు: నిజమైన లబ్ధిదారులకు మాత్రమే చేయూత పింఛన్లు చేరాలనే దృష్ట్యా వార్డు అధికారులు జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. గీత కార్మికులు అయినవారు అయితే




ప్రొహిబేషన్ ఌ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ జారీ చేసిన గుర్తింపు కార్డును దరఖాస్తుతో జత చేయాలి. చేనేత కార్మికులు అయితే హ్యాండ్లూమ్ ఌ టెక్స్‌టైల్ డిపార్ట్మెంట్ జారీ చేసిన గుర్తింపు కార్డును జత చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ శ్రీ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మరియు వార్డు అధికారులు పాల్గొన్నారు.

## చండూరులో అంబరాన్నంటిన 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

### ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ..

**చండూరు ఆగస్టు 15 (జనంసాక్షి)**
చండూరు పట్టణంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. పట్టణంలోని ఆర్డీవో, మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రెస్ క్లబ్, విద్యాసంస్థల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది.స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వి. శ్రీదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని, దేశ సమగ్రతకు, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతీయ నాయకులు, సమరయోధుల త్యాగాలను ఆయన స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దశరథ, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, పాలకవర్గ సభ్యులు, పలువురు కౌన్సిలర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి. యాదగిరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశభక్తి, సమరయోధుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ నరసింహతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దావూద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పాటు తమ విధులను అంకితభావంతో నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.చండూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వెంకన్న జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య



సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు స్థానిక పాత్రికేయులు పాల్గొన్నారు.తహసీల్దార్ కార్యాలయంతో పాటు స్థానిక జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల, ప్రైవేట్ విద్యాసంస్థలైన గాంధీజీ, సన్‌షైన్, గీతా విద్యాలయాలలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి గీతాలాపనల నడుమ వేడుకలు కోలాహలంగా సాగాయి.

## ఘనంగా స్వాతంత్రదినోత్సవ వేడుకలు

**హ లియా జనంసాక్షి ఆగస్టు 15**
అనుముల మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు మండల పరిధిలోని హాలియా మున్సిపాలిటీలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా. హ లియా మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ చింతల్ చంద్ర రెడ్డి మహనీయుల చిత్రపటానికి నివాళులర్పిచ్చి. జాతీయ జెండాను ఆవిష్కరించారు. హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్ జాతీయ జెండా ఆవిష్కరించి రు. వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు జాతీయ గీతాన్నిఆలపించారు ఈ కార్యక్రమంలో పోలా సైదులు. చీదళ్ళ లింగయ్య. వీరమళ్ళ కృష్ణయ్య కొండూరు వెంకటేశ్వర్లు. మంచుకొండ వెంకటేశ్వర్లు. హాలియా క్లబ్ అధ్యక్షుడుపో ట్టు ముత్తు వెంకటేశ్వర్లు బచ్చు వెంకన్న. కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు చిటీ పోలు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరులో ఘనంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు





**కల్లూరు ఆగస్టు 15(జనం సాక్షి)**

కల్లూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు, సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలను శనివారం టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పలువురు ప్రజా ప్రతినిధులు అభిమానుల సమక్షంలో కోలాహలంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పుట్టినరోజు సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్లూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ జెడ్పిటిసిలు కట్టా అజయ్ కుమార్, మేకల కృష్ణ, జర్పుల లీలావతి, మున్సిపల్ కౌన్సిలర్లు పెడకంటి రామకృష్ణ, డాక్టర్ లక్కినేని రఘు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అభిమానులు బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా ప్రజలకు బాటసారులకు పార్టీ శ్రేణులు కార్యకర్తలకు పులిహోర పంపిణీ చేశారు. అనంతరం కల్లూరు లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు పండ్లు రొట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పెడకంటి కృష్ణయ్య, కనపర్తి శ్యామల రాజ్ కుమార్ ఎండి ఇస్మాయిల్, సయ్యద్ రేష్మ ఇంతియాజ్, దార్ల లక్ష్మి నరసింహారావు, యర్రబోయినపల్లి గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు, చెన్నూరు సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు , సొసైటి చైర్మన్లు నర్వనేని పెద్ద అంజయ్య, బోబోలు లక్ష్మణరావు బిఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు పుసులూరి శ్రీనివాసరావు, దేవరపల్లి భాస్కర్ రావు,ఎస్ కే కమ్లి, కొరకొప్పు ప్రసాద్, శీలంశెట్టి కిరణ్ కుమార్, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, బొల్లం వెంకటేశ్వర రావు, చింతలపాటి చెన్నారావు, గొల్ల మందల ప్రసాద్, సింగిశాల ప్రసాద్, శ్రీలమ్ సత్యనారాయణ రెడ్డి , కాటేపల్లి రజనీకాంత్ , బొగ్గుల రామిరెడ్డి, రాచమల్ల నాగేశ్వరరావు, చారు గుండ్ల సందీప్, బాలు నాయక్, బానోత్ కృష్ణ, కర్నాటి సాంబశివరెడ్డి, ఖమ్మంపాటి పుల్లారావు కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 15 (జనంసాక్షి)**

పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో.. శనివారం ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆవిష్కరించగా..టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ×రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఎంతో కృషి చేస్తోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి.. నిరంతరం ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని తెలిపారు. ఏడు నియోజకవర్గాల పరిధిలో పర్యటిస్తూ.. అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో పలు అంశాలపై ఉభయ జిల్లాల సమస్యలను లేవనెత్తుతూ, కేంద్రమంత్రులను కలిసి విజ్ఞప్తి చేస్తూ..కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా చూస్తున్నారని చెప్పారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా.. ప్రజలంతా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకుందామని ఈ సందర్భంగా.. నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో:కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ప్రతిభా రెడ్డి, పట్టాభి, మియా భాయ్, ఇమామ్, గోనె భుజంగ రెడ్డి, ఎనిగళ్ళ నాగేశ్వరరావు, గడ్డం శ్రీకళా రెడ్డి, మాజీద్, గౌస్, ఉమర్, ఉమా గౌడ్, నరసింహారావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పాలన.. సమస్యల పరిష్కారమే లక్ష్యం

### 7వ వార్డులో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**కొండమల్లేపల్లి, ఆగష్టు 14 (జనంసాక్షి )**

పట్టణంలోని 7వ వార్డులో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ "మార్నింగ్ వాక్ విత్ పీపుల్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.70 లక్షలు, రూ.50 లక్షలు, రూ.35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించి వాటి నాణ్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీలోని కుటుంబాలను స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు, మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణం వంటి అవసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే 'మార్నింగ్ వాక్ విత్ పీపుల్' లక్ష్యమని, దేవరకొండ పట్టణ అభివృద్ధికి కోట్లాది రూపాయలతో పలు పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని, ప్రతి వార్డును దశలవారీగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేష్, కౌన్సిలర్ హనుమంతు సాయి చంద్ర గౌడ్, మాజీ చైర్‌పర్సన్ ఆలంపల్లి నరసింహ, ఎంఎ సిరాజ్ ఖాన్, హనుమంతు వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యువకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## అల్లపల్లి మండలంలో ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆళ్లపల్లి ఆగస్టు15(జనం సాక్షి)**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గడ్డం ఉమారాణి జాతీయ జెండ ఆవిష్కరణ చేయడం జరిగింది, అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ధారావత్ శ్రీను జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది,అనంతరం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై ముత్తినేని సోమేశ్వర్ జాతీయ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది,జిల్లా పరిషత్ హై స్కూల్లు,కేజీబీపీ హాస్టల్,ఫారెస్ట్ కార్యాలయం,సెర్ఫ్ఆఫీస్ కార్యాలయం, విద్యుత్ శాఖ కార్యాలయం,మండల ప్రభుత్వ ఆస్పుటల్ కేంద్రంలో,ప్రాథమిక స్కూళ్లలో,మండల గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో,అంగన్వాడి కేంద్రాలలో,అన్ని పార్టీల గద్దెల దగ్గర 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా గురవేసి మండల అన్ని శాఖలఅధికారులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీల సర్పంచులు,అంగన్వాడీ టీచర్స్,ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, పంచాయతీ కార్మిక సిబ్బంది, ప్రభుత్వ వైద్య సిబ్బంది,విద్యుత్ శాఖ సిబ్బంది,ఫారెస్ట్ శాఖ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,విద్యార్థి, విద్యార్థినిలు,మండల మీడియా పాత్రికేయులు,అన్ని పార్టీల రాజకీయ నాయకులు,ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొని జాతీయ గీతాలపన చేయడం జరిగింది.

## 80 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎర్రబోయినపల్లికి ఆర్టీసీ బస్సు



**కల్లూరు ఆగస్టు 15 (జనంసాక్షి)**

పంద్రాగస్టు 80 వ స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామానికి మధిర డిపో నుండి ఆర్టీసీ బస్సును శనివారం పంపారు. జులై 30వ తేదీన కల్లూరులో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఆధ్వర్యంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎర్రబోయినపల్లి గ్రామానికి బస్సు అవసరత గురించి ఒక బాలుడు విన్నవించగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లు బస్సును నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సూచనతో మధిర డిపో మేనేజర్ దేవరాజ్ పంద్రాగస్టున చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఒక ఆర్టీసీ బస్సును ఎర్ర బోయినపల్లి గ్రామం మీదుగా కల్లూరు కు నడిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన గ్రామస్తులు వారి గ్రామానికి బస్సు రావడంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. గ్రామ పెద్దలు ,పుర ప్రముఖులు బస్సుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ బస్సు వచ్చే సమయాలలో ఆటోలను ఎవరు కూడా ఆశ్రయించవద్దని ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని కోరారు. గ్రామానికి బస్సు రావడం పట్ల మంత్రి పొంగులేటి కి, శాసన సభ్యురాలు డాక్టర్ మట్టరాగమయి దయానంద్ కు, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఏ సరిరాం కు, డిపో మేనేజర్ దేవరాజ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ దేవరాజ్ ను పుర ప్రముఖులు గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రు అర్జునరావు,ఏఎంసి డైరెక్టర్ దొడ్డపునేని శ్రీనివాసరావు, మాజీ ఎంఈఓ కాకర్ల రంగారావు, నల్లగట్ల పుల్లయ్య,గూడ జోజి,రేపాకుల రామకృష్ణ,బీరవల్లి రవి, కొడవటి అంజయ్య, , కృష్ణమూర్తి, మేకల వీరస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



**ఆత్మకూరు (ఎం) జనంసాక్షి ఆగస్టు (15)**

మండలం లో ని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన మంచోజు సత్తయ్య భార్య మంచోజి శశిరేఖ ఇటీవల అనారోగ్యంతో పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.?ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ మృతురాలి కుటుంబానికి ?5,000/- (ఐదు వేల రూపాయల) ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:మబ్బు మహేష్ (ఫౌండేషన్ చైర్మన్?బత్తిని భరత్ (వైస్ చైర్మన్) కరే ఐలయ్య మల్లెల పర్వతాలు అవుల మల్లయ్య బండి నరేష్ గురుకు యాదగిరి మల్లెపాక పరశు రాములు ?కందుకూరి సోమన్న బాకీ పరశురాములు మహంకాళి బిక్షపతి మల్లెపాక నరేష్ ?చిర్రగూడూర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## KHR ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల కు ఆర్థిక బహుమానం



**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి ఆగస్టు (15)**

పదో తరగతి పరీక్షల్లో మండల ఫస్ట్ సెకండ్ వచ్చిన విద్యార్థుల కు KHR (కొప్పుల హరిదీప్ రెడ్డి)ఫౌండేషన్ సహకారం తో అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆర్థిక బహుమానం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అందజేశారు. పదో తరగతి పరీక్షలో మొదటి,ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు దీగోజు విష్ణు, యాస సుధాకర్ రెడ్డి లకు ఆర్థిక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు, బీజేపీ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు జానీ మియాకు ప్రశంసాపత్రం



**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 15(జనంసాక్షి )** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలో నిర్వహించిన వేడుకల్లో రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలు అందించిన ఆర్డీఓ శ్రీనివాసరావు కారు డ్రైవర్ జానీ మియాకు ప్రశంసాపత్రం అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వర్తించినందుకు జానీ మియాకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది ఆయనను అభినందించారు. ప్రభుత్వ సేవల్లో నిబద్ధతతో పనిచేసే ఉద్యోగులకు ఇలాంటి గుర్తింపు మరింత స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షులు ఎం.డి. హకీమ్ జానీ మియాను ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో అంకితభావంతో సేవలందించి ప్రశంసాపత్రం అందుకోవడం అభినందనీయమన్నారు. జానీ మియాకు లభించిన ఈ గుర్తింపు తోటి ప్రభుత్వ డ్రైవర్లకు సైతం స్ఫూర్తిగా నిలుస్తుందని హకీమ్ పేర్కొన్నారు.

# తలసేమియా పిల్లల కోసం దొంగల కోటయ్య జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

## ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై విక్రం



**ఖమ్మం, ఖమ్మం కార్పొరేషన్, (జనంసాక్షి) :** స్వతంత్ర దినోత్సవం సందర్భంగా రైతు సంఘం సీనియర్ నాయకుడు దొంగల కోటయ్య ప్రధమ వర్ధంతి సందర్భంగా రక్త దాన శిబిరం టేకులపల్లి సెంటర్ లో నిర్వహించారు. ఈ శిబిరం ప్రారంభం సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వై విక్రమ్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు నిరంతరం రక్తం అవసరమవుతున్న నేపథ్యంలో, వారి ప్రాణాలను కాపాడేందుకు యువత ముందుకు వచ్చి రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. తలసేమియా బాధితులకు నిరంతరం బ్లడ్ ఎక్కించడం అవసరం ఉంది అని, ప్రజలు కూడా అవకాశం వున్న వారు రక్త దానం చేయాలని కోరారు. రక్తం దానం చేయడం ద్వారా ఆరోగ్యం మరింత గా పెరిగిపోయింది అని తెలిపారు. టేకులపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి యువతతో పాటు పలువురు రక్తదాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. తలసేమియా పిల్లలకు అవసరమైన రక్తాన్ని అందించడంలో తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తలసేమియా పిల్లలకు తరచుగా రక్త మార్పిడి అవసరమవుతుందని, రక్త నిల్వలు అందుబాటులో లేకపోతే వారి ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేసి తలసేమియా బాధిత చిన్నారులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుందని, యువత సామాజిక బాధ్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాల్లో మరింతగా పాల్గొనాలని కోరారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హవేలీ మాజీ డివైఎఫ్ఐ కార్యదర్శి దొంగలు తిరుపతిరావు టేకులపల్లి యూత్ నాయకులు మరియు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి రమ్య రైతు సంఘం ఖమ్మం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కె మీరా చిలకల వెంకటేశ్వర్లు ధనియాకుల నాగేశ్వరావు సిఐటియు నాయకులు వేదగిరి మురహరి కర్ల వీరస్వామి టీ మంగమ్మ మాచర్ల గోపాల్ చల్ల మహేష్ సాయి టేకులపల్లి గ్రామ పెద్దలు చిలకల రామనర్సయ వాకధాని శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 15 (జనం సాక్షి)** ప్రజాక్షేమమే పరమావధిగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు స్థాయి పాలన అందిస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యనారాయణ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి ఆర్థిక ఊరటనిచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. తాజాగా శనివారం నుంచే లబ్ధిదారులకు ఉచిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టడం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ నిబద్ధతకు అద్దం పడుతోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన మార్క్ పాలనతో దూసుకుపోతున్నారని నాయకులు ప్రత్యేకంగా కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదల సొంతింటి కలను నిజం చేసే 'ఇందిరమ్మ ఇండ్లు', భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే 'భూభారతి' పథకాలను పొంగులేటి తన సమర్థవంతమైన నాయకత్వంతో దిగ్విజయంగా పరుగులు తీయిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా పాలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్‌గా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్నారని స్పష్టం చేశారు. మౌలిక వసతులైన సీసీ రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ సౌకర్యాలతో పాటు విద్యా, వైద్య రంగాలకు ఊపిరిపోస్తూ నియోజకవర్గ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేశారని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుపుకోవడం పొంగులేటి దార్శనికతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ ఛైర్మన్ చావా శివరామకృష్ణ, ఏదులాపురం మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ వేమిరెడ్డి శివదేవి వెంకట్‌రెడ్డి, నాయకులు ప్రతిభా రెడ్డి, షాహెలా జావేద్, మద్ది మల్లా రెడ్డి, మంగీలాల్, అర్వపల్లి శివకుమార్, లింగాల రవికుమార్, శ్రీకళా రెడ్డి, తిరుపతమ్మ, రమాదేవి, పద్మజా రెడ్డి, పద్మ, దుంపల రవి, ప్రతాపనేని రఘు, బట్టపోతుల సతీష్, పంతులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# ఎంపీజే జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 15( జనంసాక్షి )** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం కస్బా బజారులోని ఎంపీజే జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా షేక్ ఖాసిం మాట్లాడుతూ, ఐకమత్యం, పరస్పర సహకారంతోనే దేశ ప్రజలు స్వాతంత్ర్యాన్ని సాధించారని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ఐక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా ప్రధాన కార్యదర్శి నాసర్, ట్రెజరర్ అబ్దుల్ హకీమ్, కార్యదర్శి బొగ్గవరపు సతీష్, రఫీ, ఉపాధ్యక్షులు ఎం.డి. రజబ్ అలీ, ఎంపీజే నాయకులు ఇస్మాయిల్, గఫార్, రెహమాన్, సేవా మేనేజర్ రఫీ ,రజాక్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న కార్యదర్శి సతీష్ రెడ్డి

**మాడుగులపల్లి ఆగస్టు 15 (జనం సాక్షి)** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో చెరువుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి బీరవెల్లి సతీష్ రెడ్డికి ఉత్తమ ఉద్యోగి అవార్డు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా సతీష్ రెడ్డి అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు గ్రామపంచాయతీలో ప్రజలకు అందిస్తున్న సేవలు,ప్రభుత్వ కార్యక్రమాల అమలులో చూపుతున్న చొరవ, గ్రామ అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి ఆయనను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అవార్డు అందుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని సతీష్ రెడ్డి తెలిపారు ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు అవార్డు అందుకున్న సతీష్ రెడ్డిని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అభినందించారు.

# చైతన్య ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించిన అధ్యక్షులు ఈర్ల రామ్మోహన్ రావ్



**ములకలపల్లి ఆగస్టు 16 జనం సాక్షి :** భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ములకలపల్లి మండల కేంద్రంలో చైతన్య ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అధ్యక్షులు ఈర్ల రామ్మోహన్ రావ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణా లర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. సమాజ హితం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం లో మీడియా ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉంటుందని తెలిపారు.?ఈ కార్యక్రమంలో చైతన్య ప్రెస్ క్లబ్ సభ్యులు ఈసం విజయరావు, గంటా వేంకటేశ్వర్లు, పాయం నరసింహారావు, కారం వేంకటేశ్, తన్నీరు పవన్ కుమార్, రవిచంద్ర, గంటా రాము, అలవాళ శేషు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ



**ఖమ్మం, (జనంసాక్షి) :** 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటు పల్లి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమం ప్రారంభంలో ఉద్యోగులందరూ ముక్తకంఠం తో జాతీయ గేయం "వందేమాతరం" ఆలపించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఉద్యోగులందరూ "జనగణమన" జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. దీంతో యూనియన్ కార్యాలయ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో, జాతీయ స్ఫూర్తితో మార్మోగింది. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తి, దేశభక్తి నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ 80 వసంతాల కాలం లో భారతదేశం అనేక రంగాల్లో విశేషమైన ప్రగతిని సాధించిందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో, దేశ అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రజలకు చేరేలా అంకితభావంతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నిజాయితీ, నిబద్ధత, పారదర్శకతతో ప్రజలకు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ఉద్యోగు లందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. 80 ఏళ్ల చరిత్ర కలిగిన టీఎన్జీవోస్ సంఘంలో సభ్యులుగా ఉండటం మనందరి అదృష్టమని



అన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా త్వరలోనే డీఏ, పీఆర్సీ సాధించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు ప్రజా సంక్షేమం కోసం టీఎన్జీవోస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ, నేడు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను గుర్తించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న సమసమాజ నిర్మాణం, సామాజిక న్యాయం, సమానత్వం సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడం ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్యతాయుత వైఖరిని పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ స్ఫూర్తితో ఉద్యోగుల సమస్యలను కూడా ఐక్యంగా పరిష్కరించు కుందామని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, యర్ర రమేష్, తాళ్లూరి శ్రీకాంత్, భూస చంద్రశేఖర్, బెజ్జంకి ప్రభాకర చారి, అస్లాం, కోటపాటి రుక్మారావు, బిట్ట ప్రవీణ్, రాధిక రెడ్డి, సుధాకర్, బుర్రీ వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, దిలీప్, శంకర్ వెంకట్ రెడ్డి, స్టాలిన్, రమేష్, బి.కిషోర్ చందు, కృష్ణ, దేవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ ఫోరమ్స్ అధ్యక్షులు, కార్యదర్శులు, యూనియన్ బాధ్యులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా ఎల్. మల్లేశంకు ప్రశంసా పత్రం

**చండూరు, ఆగస్టు 15 (జనంసాక్షి)**

చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. శనివారం నల్గొండలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చేతుల మీదుగా ఎల్. మల్లేశం ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన చూపిన చొరవ, సమర్థవంతమైన విధులను గుర్తించి ఈ పురస్కారం అందజేశారు.



## విద్యార్థులను ప్రోత్సహించేందుకు పూర్వ విద్యార్థుల చేయూత

**చంద్రుగొండ, ఆగస్టు 15 (జనం సాక్షి):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు



వై. ఉప్పలరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు రిటైర్డ్ ఉపాధ్యాయులు కె. సుధాకర్ నగదు బహుమతులు అందజేశారు. ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ ర్యాంకు సాధించిన సీహెచ్. ధనుశ్రీ, తెలుగు మీడియాలో ప్రథమ ర్యాంకు సాధించిన బి. దుర్గాభవానిలకు రూ. 1,500 చొప్పున, ద్వితీయ ర్యాంకులు సాధించిన టి. పల్లవి, ఎస్. సమీక్షలకు రూ. 1,000 చొప్పున మొత్తం రూ. 5,000 నగదు బహుమతులను అందజేశారు. అదేవిధంగా 2004–05 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు సీహెచ్. రామకృష్ణ, యామిని రాణితో పాటు వారి స్నేహితులు కలిసి ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ. 3,000 చొప్పున, ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 10,000 నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వై. ఉప్పలరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో నగదు బహుమతులు అందజేసిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, వారి మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రస్తుత విద్యా సంవత్సరంలో కూడా మరింత మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఖమ్మం టీజేఏ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం, ఆగస్టు 15, (జనంసాక్షి) :**

తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిజేఏ అధ్యక్షులు జి. నాగస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛా స్వాతంత్ర్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ స్టేట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ భుక్యా ఉపేందర్, జిల్లా అధ్యక్షులు జి . నాగస్వామి, జిల్లా కార్యదర్శి మత్తి రామకృష్ణ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కే ఖాసీం, ట్రెజరర్ బోడపట్ల సతీష్ , జిల్లా నాయకులు, మహమ్మద్ రాసీద్,వాసం రాజేంద్ర ప్రసాద్, మద్దెల చిన్ని, రవికిరణ్, మహమ్మద్ పహాద్ ,ఎస్ కే అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా 80వ.భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 15 ( జనంసాక్షి)**

80వ.భారత స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా పోలీస్ హెడ్ క్వాటర్స్ పరేడ్ గ్రౌండ్స్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్వాగతం పలికారు. సాయుధ పోలీసుల నుండి గౌరవ వందనం స్వికరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. మహానుభావుల త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యానికి అర్థం, పరమార్థం చేకూర్చే విధంగా ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నామని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి, ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించే ప్రజాస్వామ్య పాలనకు బలమైన పునాదులు వేశారన్నారు. ఆ మహనీయుల ఆశయాల స్ఫూర్తితో 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో ఖమ్మం జిల్లా పురోగతిని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు.



**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్**

80వ.భారత స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హోంగార్డు, మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మండల వ్యాప్తంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ

**పినపాక, ఆగస్టు15(జనం సాక్షి):**
పినపాక మండలంలోని తాసిల్దార్, ఎంపీడీవో, అటవీ శాఖ, పోలీస్ స్టేషన్ ఏడుళ్ల బయ్యారం, పినపాక , జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, మండలంలోని వివిధ విద్యార్థుల వసతి గృహాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలు, మండలంలోని రాజకీయ పార్టీల కార్యాలయాల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనాన్ని సమర్పించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణల అనంతరం అధికారులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల సేవలను నేటి తరం గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందని, వారి త్యాగాలు, ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని, ఐక్యత, సమగ్రత, సోదరభావంతో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, విద్యార్థులు, యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ఈ వేడుకలు దోహదపడుతున్నాయని అన్నారు. దేశభక్తి స్ఫూర్తితో నూతన సంకల్పంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని మండలంలోని యువతకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, వివిధ కార్యాలయాల సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు.





## తిరుమలాయపాలెం మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తిరుమల పాలెం ఆగస్టు 15 జనం సాక్షి**
తిరుమల పాలెం మండలంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో నెల్సన్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కూచిపూడి జగదీష్ ఎంపీడీవో కార్యాలయంలో స్వీట్స్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో సీతారాం రెడ్డి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో సూపర్డెంట్ డాక్టర్ కస్తూరిబా కళాశాలలో ప్రిన్సిపాల్ కే రమణకుమారి వైద్య కళాశాలలో డాక్టర్ అనూష తిరుములయపాలెం విద్యుత్ శాఖ కార్యాలయంలో గడ్డం నరేందర్ రెడ్డి ఇందిరా గాంధీ పథకం కార్యాలయంలో సత్యనారాయణ రాజు వివిధ కార్యాలయంలో ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకాలను అధికారులు ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో అంజి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచులు జాతీయ పథకాలు ఆవిష్కరించి జామత్ గ్రామపంచాయతీ కార్యదర్శులు ఈ సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు సిబ్బంది గ్రామస్తులు జాతీయ గీతాలు ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు స్వాతంత్ర సమరయోధులు త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధికి ప్రజాసంక్షేమం కోసం ప్రతి ఒక్కరు తమ బాధ్యతను బాధ్యతగా కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు గ్రామాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సవాలు వాతావరణంలో సాగాయి.

## కొండమల్లేపల్లి మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొండమల్లేపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి పట్టణంతోపాటు వివిధ గ్రామాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల మహిళా సమాఖ్య, పశువైద్యశాల, పిఎసిఎస్ కార్యాలయం, అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.పట్టణంలోని క్రాంతి జూనియర్ అండ్ డిగ్రీ కాలేజ్, వెంకటేశ్వర బిఈడి కళాశాల, కృష్ణవేణి హైస్కూల్, సాయి సిద్ధార్థ హై స్కూల్, నాగార్జున గ్రామర్ స్కూల్, మాటిల్డా హై స్కూల్, గౌతమి హై స్కూల్, సంస్కృతి హై స్కూల్, ఎస్పీఆర్ హై స్కూల్, రెయిన్బో స్కూల్, బిసి, ఎస్సీ, ఎస్టీ గురుకులాల పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేసి అమరులయ్యారని గుర్తు చేశారు.భారతదేశాన్ని ప్రపంచంలో గర్వించదగ్గ స్థాయికి తీసుకెళ్లిన ఎందరో మహనీయులను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## గొల్ల గుడిసెలో భూతగాధ అన్న చేతిలో తమ్ముడి హతం

**యాదగిరిగుట్ట ఆగస్టు 15 (జనంసాక్షి)**
యాదగిరిగుట్ట మండలం గొల్ల గుడిసెలు గ్రామంలో కర్రలతో దాడి చేసిన అన్న బిక్షపతి కుటుంబ సభ్యులు . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితులు బిక్షపతి, మృతుడు సొంత సోదరులే. 20 గుంటల భూ వివాదం కారణంగా, నిందితులు మృతుడిపై కర్రలతో దాడి చేశారు. మృతుడి కుడి చేయి, కుడి మరియు ఎడమ పాదాలు, నడుము కింది భాగం, ఎడమ కాలుపై తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స కోసం భువనగిరి లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగా మృతుడు మరణించాడు. సంఘటనా స్థలాన్ని సందర్శించి, ఆధారాల బృందానికి సమాచారం అందించడం జరిగిందని పోలీసులు తెలిపారు. నిందితులు బిక్షపతి కేతమ్మ అరవింద్ లపై కేసు నమోదు చేయడం జరిగింది.



## స్వాతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానం



**తిరుమల పాలెం ఆగస్టు 15 జనంసాక్షి**
తిరుమలాయపాలెం మండలంలోని జట్టలపాడు క్రాస్ రోడ్డు సమీపంలో గల సాయి కృప నర్సరీలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఇండియన్ కారు కామన్ ఫార్మర్ అధ్యక్షులు బొమ్మగా నర్సారావు గారి ఆధ్వర్యంలో పిట్టలపాడు పిండుపులు గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు పొందగానే పెదబాబు బొమ్మగాని సుక్కమ్మ దోరేపల్లి యశోదమ్మను స్వాతంత్ర సమరయోధులను ఫార్మర్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మగా నరసరావు టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా నాయకులు పప్పల శ్రీనివాసరావు దొంతగాని లాలయ్య బిల్లగిరి వెంకటేశ్వర్లు గంజి గుంజియాకు బింగిమలుసురు బొమ్మగాని శీను నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

**నేరేడుచర్ల ఆగస్టు15( జనంసాక్షి):**
80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పట్టణం, మండలం లో ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ సురేందర్,



మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సైదులు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో జావేద్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యదర్శి సన్నీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, బిసి గురుకుల పాఠశాలలో, పలు ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో, వాసవి వనిత ఆధ్వర్యంలో,పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో, పిల్లలమర్రి పుల్లయ్య,బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జాతీయ జెండాను ఎగుర చేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు చేసి ఘనంగా నివాళి అర్పించారు. జాతీయ గీతాలపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగ రాజు, వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు చందమల్ల జయబాబు, బచ్చలకురి ప్రకాష్, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ళ సురేష్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మున్సిపల్ కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హోరేబు మినిస్ట్రీస్ కొండమల్లేపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ ధోనీ సునీల్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రజలందరు శాంతి



సమాధానములు కలిగి ఉండాలని ప్రేమానురాగాలతో మతాలకు అతీతంగా సామరస్యంగా యేసుక్రీస్తు చూపించిన మార్గాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని తన ఉపన్యాసం ద్వారా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు భారతదేశాన్ని పరిపాలించే భారత ప్రధాని దేశానికి వెన్నెముక్కగా ఉన్న రైతుల క్షేమం కొరకు రాష్ట్ర పరిపాలన కొరకు ప్రార్థనలు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రార్థనలో పాస్టర్ ఇమ్మానుయేల్, సంఘపెద్దలు ఏసురత్నం, మురళీకృష్ణ, లోవరాజు, శాంసన్, హోసన్నా, రూబెన్, జాషువా, స్టీఫెన్, నెహెమ్యా, జగన్, శాంతి కుమార్, నాతనేయులు, సంఘ విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి**

భారతదేశ 80వ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ త్యాగ మూర్తుల త్యాగాలను స్మరించుకుంటూ కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ కావటి వెంకటేష్ యాదవ్ పాలకవర్గం, గ్రామ ప్రజలతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.

**జనంసాక్షి కొండమల్లేపల్లి.**





## పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు

### దేశ ఐక్యత, సమగ్రత పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం: ఎస్సై విజయసింహారెడ్డి

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి)**



అన్నపురెడ్డిపల్లి మండల పోలీస్‌స్టేషన్‌లో 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయసింహారెడ్డి పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయసింహారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛను కాపాడుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు నేరాల నివారణకు మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందికి స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాంటిస్సోరి స్కూల్ లో ఘనంగా 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు..

**మణుగూరు, ఆగస్టు 15 (జనంసాక్షి):**

ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.. శనివారం మణుగూరు మండలం మున్సిపాలిటీ పరిధిలోని మాంటిస్సోరి స్కూల్‌లో 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు గౌరవ వందనం చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యతో పాటు సమాజం పట్ల బాధ్యత, దేశం పట్ల గౌరవం కలిగి ఉండాలని అన్నారు. స్వాతంత్య్ర సమరయోధులు చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. దేశ సమగ్రత, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, ఆత్మ విశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను నేర్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రద ర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్య క్రమాలు, వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి యాజమాన్యం ముల్లంగి శివారెడ్డి, ప్రధానోపాధ్యాయులు థామస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

**ఎర్రుపాలెం, ఆగస్టు 15 (జనంసాక్షి):**

ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఎర్రుపాలెంలో ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ జెండా ఆవిష్కరించారు. ఎర్రుపాలెం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ కుమార్ జెండా ఆవిష్కరించారు. అలాగే కేజీబీవీ పాఠశాలలో ఎస్ ఓ సరిత, గురుకుల పాఠశాల లో ఇంచార్జ్ ప్రిన్సిపల్, పరమేశ్వరి విద్యాశాఖ కార్యాలయంలో మురళి మోహన్ రావు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శారద, కార్యాలయంలో ఏవో, సాయి, శివ, జెండాఆ విష్కరించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాఆవిష్కరించారు. రాజకీయ పార్టీల కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షులు జెండా ఆవిష్కరించారు. ప్రైవేటు పాఠశాలల్లో బ్యాంకు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించి స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## దేశభక్తి చాటిన లిటిల్ చాంపియన్స్ చిన్నారులు

**గుర్రంపోడు ఆగస్టు 15 (జనంసాక్షి)**



గుర్రంపోడులోని లిటిల్ చాంపియన్స్ స్కూల్లో 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛ అని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి దేశ సేవ చేయాలని అన్నారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించడంతో పాటు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ రొండి వెంకన్న, ఇన్‌చార్జి కదారి స్వామి, విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జాతీయ పతాకాన్ని డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.**



### న్యూ బాలాజీ హాస్పిటల్ లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జనంసాక్షి, మిర్యాలగూడ :** మిర్యాలగూడ పట్టణం లోని న్యూ బాలాజీ హాస్పిటల్ లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పోశం సునీతా శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 200 వందల సంవత్సరాలు బ్రిటిష్ వారి పరిపాలన లోఉన్న భారత దేశానికి ఎంతో మంది స్వతంత్య్ర సమరయోధుల పోరాటాల ఫలితంగా మనకు స్వతంత్రం సిద్ధించినదని అన్నారు. ఈ కార్యక్రమం లో దాక్టర్లు, పెద్దలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

**సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో శనివారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి**





## డిప్యూటీ సీఎం చేతుల మీదుగా డీటీ రవీందర్,వసంతకు ప్రశంసా పత్రాలు.

**ఖమ్మం రూరల్, ఆగస్టు 15:(జనం సాక్షి)**

ఎన్నికల విధుల్లో అంకితభావంతో, సమర్థవంతంగా విధులు నిర్వర్తించి విశిష్ట ప్రతిభ కనబరిచిన ఎలక్షన్ డీటీ తుమ్మ రవీందర్, సీనియర్ అసిస్టెంట్ కే. వసంతకు ప్రశంసా పత్రాలు లభించాయి. 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. పాలేరు నియోజకవర్గంలో గావిఖీ-2026 ఎన్నికల విధుల్లో భాగంగా తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించినందుకు రవీందర్, వసంతలను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశారు. ఎన్నికల ప్రక్రియలో వారు ప్రదర్శించిన అంకితభావం, క్రమశిక్షణ, బాధ్యతాయుత పనితీరును గుర్తించి ఈ పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందుకున్న రవీందర్, వసంతను అధికారులు, సహచర ఉద్యోగులు అభినందించారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్లమోతు సురేష్

- ఉద్యమకారుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తా..
- తెలంగాణ సంస్కృతి, ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తా..



**బూర్గంపహాడ్ ఆగస్టు 15 (జనంసాక్షి)** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఉద్యమకారుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శిగా నల్లమోతు సురేష్ నియమితులయ్యారు. ఈ మేరకు వేదిక రాష్ట్ర చైర్మన్ కె. కుమారస్వామి ఈ నెల 13న సురేష్‌కు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. ఉద్యమకారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా రాష్ట్రస్థాయి బాధ్యతను అప్పగించిన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, చైర్మన్, కార్యవర్గ సభ్యులకు నల్లమోతు సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం తాను చేసిన కృషిని గుర్తించి ఈ బాధ్యత అప్పగించడం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు."నాపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయను. తెలంగాణ కోసం ప్రాణాలను, జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారుల త్యాగాలను మరచిపోకుండా వారి ఆశయాల సాధనకు నా వంతు కృషి చేస్తా" అని సురేష్ తెలిపారు.

**- సంస్కృతి, కళలకు ప్రాధాన్యం**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సంస్కృతి, కళలు, పాటలు, జానపద కళాకారులు కీలక పాత్ర పోషించారని సురేష్ పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు విస్తృతంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉద్యమకారుల సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కులు, సంక్షేమం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరంతరం పోరాడుతామన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, ఉద్యమకారుల త్యాగాలను యువతకు పరిచయం చేసి వారిలో సామాజిక బాధ్యత, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు. ఉద్యమమే మా శక్తి.. హక్కుల సాధనే మా లక్ష్యం. పదవి కోసం కాదు.. బాధ్యత కోసం పనిచేస్తా. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడి గొంతుకగా నిలుస్తా" అని నల్లమోతు సురేష్ స్పష్టం చేశారు.

**- పలువురి అభినందనలు**

నల్లమోతు సురేష్‌కు రాష్ట్రస్థాయి బాధ్యత లభించడంపై పలువురు తెలంగాణ ఉద్యమకారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఆయన నియామకం ద్వారా తెలంగాణ ఉద్యమ ఆశయాలు, సంస్కృతి, ఉద్యమకారుల త్యాగాల సందేశం మరింత బలంగా ప్రజల్లోకి వెళ్లాలని ఆకాంక్షించారు.

## ఖమ్మం రూరల్ మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



**ఖమ్మం రూరల్ ఆగస్టు 15 (జనంసాక్షి)** ఖమ్మం రూరల్ మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినయేందర్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ ముష్కరాజు , ఎంపీడీవో కార్యాలయంలో రవి కుమార్, ఎం ఈ ఓ ఎం. శ్రీనివాస్, వెటర్నరీ వైద్యశాలలో హరీష్, తల్లంపాడు పశు వైద్యశాలలో జగ్గులాల్, విద్యుత్ శాఖ కార్యాలయంలో విక్రమ్,జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ పతాకాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పలువురు పేర్కొన్నారు. గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.ఈ కార్యక్రమం లో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఉత్తమ అడిషనల్ ప్రోగ్రామ్ అధికారిగా జయరాజుకు అవార్డు

**మర్రిగూడ, ఆగస్టు 15 (జనం సాక్షి)** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మర్రిగూడ మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో విశేష ప్రతిభ కనబరిచినందుకు ఎపీఓ సిహెచ్. జయరాజుకు ఉత్తమ అడిషనల్ ప్రోగ్రామ్ అధికారిగా అవార్డు లభించింది.నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా శనివారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ఈ అవార్డును అందుకున్నారు.మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, అభివృద్ధి పనుల పురోగతిలో కీలక పాత్ర పోషించినందుకు జయరాజును ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. అవార్డు అందుకోవడం పట్ల ఎపీఓ జయరాజుకు పలువురు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## మర్రిగూడ కానిస్టేబుల్ అనిల్‌కు ప్రశంసా పత్రం

**మర్రిగూడ, ఆగస్టు 15 (జనం సాక్షి )** మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎం. అనిల్ తన ఉత్తమ సేవలు, విధి నిర్వహణలో కనబరిచిన ప్రతిభకు గుర్తింపుగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా అనిల్ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినందుకు ఈ గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా నాంపల్లి సీఐ డి. రాజు, మర్రిగూడ ఎస్ఐ రాంబాబు, పోలీస్ స్టేషన్ సిబ్బంది కానిస్టేబుల్ అనిల్‌ను అభినందించి, భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.



## డిప్యూటీ సీఎం చేతుల మీదగా ఉత్తమ అవార్డు అందుకున్న మల్లెల జగదీష్



**పెనుబల్లి,ఆగస్ట్15 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా పెనుబల్లి గ్రామానికి చెందిన మల్లెల జగదీష్ ఉత్తమ ప్యారావిట్ అవార్డును అందుకున్నారు, సత్తుపల్లి నియోజకవర్గ పశు సంవర్ధక శాఖలో పారావిట్ గా పనిచేస్తున్న జగదీష్, ఆ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఖమ్మంలో జరిగిన ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలలో మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జగదీష్ టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ కోటగిరి సుధాకర్ బాబు స్థానిక సర్పంచ్ బాణోత్ పాపాలక్ష్మి గ్రామస్తులు అభినందించారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలి

### కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి):** రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీన్ పార్కును మాజీ ఎంపిపి దూదిపాల రేఖ రెడ్డి, ఎంపీడీఓ స్వర్ణలత, వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం, పట్టణ ప్రజలతో కలిసి అత్యంత సుందరంగా ఏర్పాటు చేసిన గ్రీన్ పార్కును ప్రారంభించి జాతీయ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో ఎంపిఓ సుధీర్ కుమార్, పంచాయతీ సెక్రటరీ డాకు నాయక్, ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పట్టణ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## విధుల నిర్వహణలో వీరమరణం పొందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్‌కు ఘన నివాళి

### అశ్వరావుపేట సర్కిల్‌లో కొవ్వొత్తుల ర్యాలీ




**అశ్వరావుపేట ఆగస్టు15, జనంసాక్షి):** అడవిని, ప్రకృతిని రక్షిస్తూ విధుల నిర్వహణలో వీరమరణం పొందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అశ్వరావుపేట మరియు దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ అధికారులతో పాటు సిబ్బంది అందరూ కలిసి అశ్వరావుపేట సర్కిల్ ప్రాంగణంలో భారీ కొవ్వొత్తుల (క్యాండిల్) ర్యాలీ నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. అడవిలో విధులు నిర్వహిస్తున్న సమయంలో వేటగాళ్లు అక్రమంగా అమర్చిన కరెంటు ఉచ్చులో పడి నవీన్ మరణించడం అటవీ శాఖకు, సమాజానికి తీరని లోటని ఈ సందర్భంగా అధికారులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రకృతిని కాపాడుతూ ప్రాణాలు కోల్పోయిన నవీన్ త్యాగం నిరంతరం గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అశ్వరావుపేట దమ్మపేట రేంజ్ ఆఫీసర్లు శ్రీనివాసరావు, మురళి,వారి రేంజ్ పరిధిలోని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు ఎస్ మొహమ్మద్ ఫయాజ్ అహ్మద్, లక్ష్మణ్, కృష్ణమూర్తి, సలీం, వెంకటరమణ,, నరేష్ వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ, సుభద్ర, వెంకటేశ్వర్లు, రాఘవ, వెంకయ్య, నరసింహ, రాజేష్, రమేష్, చంటి, అవినాష్, దేవి సింగ్, పవన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్‌గా చీన్యా కు అవార్డు



**బూర్గంపహాడ్ ఆగస్టు 15 (జనంసాక్షి)** భద్రాది కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. చీన్యకు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో నిర్వహించిన పరేడ్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్, సహకార, చేనేత–జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా, జిల్లా కలెక్టర్ సమక్షంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రతి ఏడాది ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ముందంజలో ఉంది. ఈ ఏడాది ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో (ఐ పి ఈ) 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. కళాశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం ప్రిన్సిపాల్ జి. చీన్య చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి హెచ్. వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, లైబ్రరీ సంఘం, నాన్‌టీచింగ్ సిబ్బంది జి. చీన్యను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు హెచ్. నాగేశ్వరరావుతో పాటు అధ్యాపక బృందం, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా జి. చీన్యను అభినందించారు. ఈ అవార్డు కళాశాల సమిష్టి కృషికి లభించిన గౌరవంగా నిలిచిందని వారు పేర్కొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులుగా తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది

**పినపాక, ఆగస్టు15(జనం సాక్షి):**
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు చెందిన ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగులుగా సేవా అవార్డులు లభించాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ విధుల్లో ప్రతిభ కనబరుస్తున్న తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసలు అందుకున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను ఓపికగా విని, వాటిని సకాలంలో పరిష్కరించేందుకు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, సర్వేయర్ నరేష్, జీపీఓ వెంకటమ్మ ఈ అవార్డులను భద్రాచలంలో



నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ చేతుల మీదుగా అవార్డులు స్వీకరించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన పతాకావిష్కరణలో ఉత్తమ ఉద్యోగిగా పినపాక మండలం ఎంపీడీవో సంకీర్త్ , పినపాక ఏపీవో వీరభద్ర స్వామి ప్రశంసా పత్రాన్ని మంత్రి తుమ్మల చేతుల మీదుగా అవార్డులు



అందుకున్నారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది వారిని అభినందించారు. మండలానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకోవడంతో మండల ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.



## ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలి

**రూ.25వేల విలువైన స్కూల్ కిట్స్ పంపిణీ చేసిన డాక్టర్ సుధీర్ కుమార్**

**సూర్యాపేట (జనంసాక్షి):**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని మన అమ్మ హాస్పిటల్ ఎంఎస్ ఆర్థో డాక్టర్ సుధీర్ కుమార్ సేవా కార్యక్రమంను నిర్వహించారు.మోతె మండలం ఉర్లుగొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శనివారం రూ.25 వేల విలువైన స్కూల్ బ్యాగులు, పెన్నులు, కంపాస్ బాక్సులను డాక్టర్ సుధీర్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సహాయాన్ని అందిస్తానని తెలిపారు.పేద, ప్రతిభావంతులైన పిల్లలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొక్క వెంకటేశ్వర్లు,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బల్లు శోభన్ బాబు, జి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలంలో వాడ వాడలా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**భద్రాచలం ఆగస్టు 15 (జనంసాక్షి)**
భద్రాచలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, భద్రాచలం ప్రధమశ్రేణి న్యాయస్థానంలో న్యాయాధికారి శివనాయక్, దేవస్థానం ఈవో కార్యాలయంలో ఈవో కె.దామోదర్‌రావు, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ అరుణ్‌కుమార్, ఆర్డీవో కార్యాలయంలో ఎంఙబ సంగం వెంకట పుల్లయ్యలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే రిటైర్డ్ పెన్షర్స్ కార్యాలయంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, మారుతి కళాశాలలో డాక్టర్ ఎస్ఎల్ కాంతారావుతో పాటు పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రయవేటు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు జరిగాయి.



### బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు

**భద్రాచలం ఆగస్టు 15 (జనంసాక్షి)**
భద్రాచలం బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి రావులపల్లి రాంప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల నిస్వార్థ పోరాట స్ఫూర్తి, నాటి నాయకుల దార్శనిక నాయకత్వం, సకల జనుల త్యాగపూరిత భాగస్వామ్యంతోనే స్వతంత్ర భారతం ఆవిర్భవించిందన్నారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులు

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్**

**వలిగొండ, ఆగస్టు 15 (జనంసాక్షి)**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోకారం జిల్లా పరిషత్ పాఠశాలలోని 10వ తరగతిలో మొదటి ర్యాంకు 4,000ద్వితీయ ర్యాంకు



3,000 నగదు బహుమతిగా అందజేశారు. అనంతరం జాలు కాలువ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు , ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సర్పంచ్, ఉప సర్పంచ్, విద్యార్థిని విద్యార్థులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో ప్రత్యేక సర్వే

**-18 ఏళ్ల తర్వాత కదిలిన అధికార యంత్రాంగం**

**ఖమ్మం రూరల్,ఆగస్టు 15:(జనం సాక్షి)**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు ఇందిరమ్మ కాలనీలో మున్సిపల్, రెవెన్యూ అధికారులు ప్రత్యేక సర్వే చేపట్టారు. ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కాలనీలో పర్యటించిన నేపథ్యంలో సర్వేకు ప్రాధాన్యం ఏర్పడింది. మున్సిపల్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి ఇళ్లు, ఖాళీ స్థలాలు, లబ్ధిదారుల వివరాలను సేకరించారు. 18 ఏళ్ల తర్వాత సంయుక్తంగా సర్వే చేపట్టడంతో కాలనీలో ఆసక్తి నెలకొంది. ఈ నెల 17 నుంచి 23వ వార్డుతో పాటు వెంకటగిరి, గుదిమల్ల ప్రాంతాల్లోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్-1, ఫేజ్-2ల్లో పూర్తిస్థాయి ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.పట్టాలు పొందిన వారు, స్థలాల ప్రస్తుత వినియోగం, కొనుగోలు చేసిన వారి వివరాలను సేకరించి తుది నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పేదల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడమే సర్వే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ శ్రీధర్‌రెడ్డి, వార్డు అధికారులు మధు, కిరణ్,శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.





చందూరు టౌన్ విద్యుత్ లైన్‌మ్యాన్ ఎండీ షరీఫ్ పాషాకు జిల్లా స్థాయి గుర్తింపు లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా 'ఉత్తమ విద్యుత్ లైన్‌మ్యాన్' అవార్డు అందుకున్నారు.ప్రతికూల వాతావరణంలోనూ ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందిస్తూ, భద్రతా చర్యలు చేపట్టి ఆయన విశేష ప్రతిభ కనబరిచారు.వినియోగదారుల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపుపై అవగాహన కల్పించడంతో పాటు వినూత్న సేవలందించిన షరీఫ్ పాషాను అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు అభినందించారు.

చందూరు, (జనంసాక్షి)



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆల్ మోటార్ ఫీల్డ్ మెకానికల్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మోటార్, ఆటో, ట్రాక్టర్ కార్మిక నాయకులు, మాజీ ఎంపిపి దూదిపాల రేఖా రెడ్డితో కలిసి ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్మికుల కృషిని అభినందిస్తూ కార్మికులే ప్రపంచానికి వెన్నెముక అన్నారు. కార్మికుల హక్కులను సాధించే దిశగా సంఘటితం కావాలని పలువురు కార్మిక యూనియన్ నేతలు పిలుపునిచ్చారు. వారివెంట కార్మిక సంఘాల నేతలు, యూనియన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ పార్టీలలో ఉన్న కార్మిక నాయకులు తదితరులు ఉన్నారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి.

# యరగండ్లపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**●ప్రతిభకు ప్రోత్సాహం.. విద్యార్థులకు నగదు బహుమతులు**

**●దేశభక్తి స్ఫూర్తితో వేడుకలు.. సంతోష్ యాదవ్ ప్రత్యేక చొరవ**



**మర్రిగూడ, ఆగస్టు15 (జనంసాక్షి)**
యరగండ్లపల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యరగండ్లపల్లి హైస్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు.
దేశానికి స్వాతంత్ర్యం ఎన్నో దశాబ్దాల పోరాటాలు, అనేక మంది మహనీయుల త్యాగాల ఫలితమని సంతోష్ యాదవ్ అన్నారు. మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ తదితరుల త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి దేశాభివృద్ధిలో భాగస్వామి కావడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అన్నారు.

**విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం**
గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభకు కొదవ లేదని, సరైన ప్రోత్సాహం అందిస్తే పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగగలరని సర్పంచ్ పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన హైస్కూల్ విద్యార్థికి రూ.10 వేల నగదు బహుమతి, ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.5 వేల నగదు బహుమతి అందజేసి ఘనంగా సత్కరించారు.

విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించి, చదువుపై మరింత ఆసక్తి కలిగించేందుకు ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులను గుర్తించి తన వంతు ప్రోత్సాహం అందిస్తానని సంతోష్ యాదవ్ తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి తల్లిదండ్రులు, పాఠశాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా గ్రామం నుంచి భవిష్యత్తులో మరింత మంది ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఒక విద్యార్థిని ప్రోత్సహించడం అంటే ఒక కుటుంబాన్నే కాకుండా ఒక తరం భవిష్యత్తును ప్రోత్సహించడమేనని అన్నారు. యువతలో దేశభక్తి, విద్యపై ఆసక్తి, సేవాభావం పెంపొందించడమే నిజమైన స్వాతంత్ర్య వేడుకలకు అర్థమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశా, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**యాదగిరిగుట్ట ఆగష్టు 15 ( జనం సాక్షి )**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. యాదగిరిగుట్ట లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, పిఏసిఎస్ కార్యాలయం, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ను ఎగురవేశారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. అలాగే యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ ఈఓ క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు ఆలయ ఈఓ భవాని శంకర్. యాదగిరిగుట్ట మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, స్కూల్స్, వివిధ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు.

## యంగ్ వండర్స్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ..



**చింతపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి)**
చింతపల్లి మండల కేంద్రంలో యంగ్ వండర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ నల్గొండ పార్లమెంట్ ఇన్‌చార్జి నల్ల ప్రసాద్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశభక్తి, సేవా భావంతో ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్ల ఆంజనేయులు, అజయ్, సైదులు, సాయికిరణ్, మహేష్, సన్నీ, హరీష్, వంశీ, నరసింహా, సాయి, శ్రీను, సిరాజ్, పెంటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



**సూర్యాపేట (జనంసాక్షి):**
స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గ్రంథాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్, మొరిశెట్టి లక్ష్మీ, కక్కిరేణి చంద్రశేఖర్, కార్యదర్శి రామచందర్ నాయక్, పలువురు ప్రముఖులు,నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా ఉత్తమ ఎంపీడీవో అవార్డు గ్రహీతగా**

## నూతనకల్ ఎంపీడీవో సునీత



**నూతనకల్ ఆగస్టు 15 (జనంసాక్షి):** నూతనకల్ మండలంలో మండల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్న ఎంపీడీవో సునీత,వారు వారి సేవకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఎంపీడీవో అవార్డు గ్రహీత గా ఎంపిక అయ్యారు. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలు, అధికారులు, సర్పంచ్ లు, హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి



**సూర్యాపేట (జనంసాక్షి):**
స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మిడి రవీందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ వేడుకలకు హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అనేక మంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. వారి ఉక్కు సంకల్పం, త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా వాయువులని అన్నారు. ఆ మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, వర్తక సంఘం సహాయ కార్యదర్శి సింగిరికొండ రవీందర్ , సుధా బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్ పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా రెపరెపలు.. చింతపల్లిలో స్వాతంత్ర్య సంబరాలు

**ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..**

**చింతపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి)**
చింతపల్లి మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో విజయలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో సుజాత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వ్యవసాయ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల మహిళా సమాఖ్య, పశువైద్యశాల, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేసి అమరులయ్యారని గుర్తుచేశారు. వారి త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. దేశాన్ని ప్రపంచంలో గర్వించదగ్గ స్థాయికి తీసుకెళ్లిన మహనీయులను ఆదర్శంగా తీసుకుని యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అర్షద్ ,ఆర్ఐలు రామారావు, సునీత, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# నూతన ఆవిష్కరణలతోనే 'వికసిత్ భారత్ 2047' సాకారం

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 15 (జనం సాక్షి):**
సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ సమస్యల పరిష్కారానికి వినియోగిస్తూ నూతన ఆవిష్కరణలకు విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు అన్నారు. మండలంలోని దేశ్‌ముఖి గ్రామ పరిధిలో గల విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన్ కళాతోరణంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు డిజైన్, డీబగ్, డిప్లాయ్ అనే 3డీ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతంగా మెలగాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య మాట్లాడుతూ ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే స్వాతంత్ర్యానికి సార్థకత లభిస్తుందన్నారు. వేడుకల్లో భారీ తిరంగా ర్యాలీ, ఎన్‌సీసీ క్యాడెట్ల పరేడ్, డ్రిల్, విద్యార్థుల దేశభక్తి గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డీన్లు, డైరెక్టర్లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నూతనకల్ ఆగస్టు 15(జనంసాక్షి)**
మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం కార్యాలయాలు పాఠశాలలు రాజకీయ పార్టీ కార్యాలయాలలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని, తెలంగాణ గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తి చేసుకుని 80వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా యావత్ భారతదేశం గర్వించ దగినంగా వేడుకలను జరుపుకోవడం జరుగుతుందని తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా సర్పంచ్లు, అధికారులు, రాజకీయ పార్టీ నాయకులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు యువజన సంఘ నాయకులు మహిళలు తదితరులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా నేడు మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ఆత్మకూర్ (ఎం) జనం సాక్షి ఆగస్టు (15)**
ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహీందర్ రెడ్డి జన్మదిన వేడుకల ను బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించుచున్నారు. అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బిసు చందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.

# మండల కేంద్రంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తిరుమలగిరి (సాగర్), ఆగస్టు 15 (జనంసాక్షి):**
తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా సంస్థలు, గ్రామపంచాయతీల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఎస్. అనిల్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కె. వీరశేఖర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె. వెంకటయ్య, రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారిణి గంట హర్షిత, మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి కె. శ్రీనివాస్, మహిళా సమాఖ్య కేంద్రంలో ఏపీఎం రమణాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు యాదవ్, ప్రధాన కూడలిలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మిట్టపల్లి శివకుమార్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాల వద్ద సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. యువజన సంఘం ఆధ్వర్యంలో పసుపులేటి కృష్ణ నిర్వహించిన కార్యక్రమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఎంపీడీవో కె. వెంకటయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పశువైద్య కేంద్రంలో పశువైద్యాధికారి పరుశురాం జెండా ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ధర్వేశిపురం ఉపసర్పంచ్ జానకమ్మ టిఆర్ఎస్ పార్టీలో చేరిక..



**కనగల్ ఆగస్టు 15 (జనంసాక్షి)**
మండలంలోని ధర్వేశిపురం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కొమ్మగొని జానకమ్మ పాపయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆయుధగోని యాదయ్య గౌడ్, పార్టీ నాయకులు జినుకుంట్ల అంజయ్య, గట్టిగుండ్ల గిరి ప్రసాద్, జినుకుంట్ల నరసింహ, నల్లబోతు యాదగిరి, పర్వతనని వెంకన్న చాడ సైదులు, కడమంచి ఎల్లయ్య, భో దానం శ్రీనివాస్ రెడ్డి చీదేటి నవీన్ రెడ్డి, పాలకూరి రాజు, జినుకుంట్ల సాయి, లింగస్వామి తదితరులున్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్ పురస్కారం



**చింతలపాలెం (జనంసాక్షి)**
చింతలపాలెం మండల తహసీల్దార్ భూసిరెడ్డి రామకృష్ణారెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారా న్ని అందుకున్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా రామకృష్ణారెడ్డి ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు. ఈయన చింతలపాలెం మండలంలో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న సమయంలో ఇక్క డ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన రెవెన్యూ విధుల నిర్వహణలో ప్రతిభ కనబరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పరిపాల నా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు వెల్లడించారు. పదేళ్లలో తొలిసారి చింతలపాలెం మండలం ఏర్పడిన తర్వాత, గత పదేళ్ల కాలంలో ఇక్కడి తహసీల్దార్‌కు ఈ స్థాయి గుర్తింపు లభించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ అరుదైన గౌరవం దక్కడంపై స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కీర్తిని పెంచిన తహసీల్దార్ రామకృష్ణారెడ్డికి పలువురు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.



# లింగరాజు పల్లి గ్రామంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు (ఎం) జనం సాక్షి ఆగస్టు (15)**
మండలం లో ని లింగరాజు పల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ మన దేశ స్వతంత్ర కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు మనమంతా కృషి చేద్దామని ఆయన అన్నారు. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా స్కూల్ పిల్లలకు బహుమతులు అందజేశారు అలాగే గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్షపతి, వార్డ్ మెంబర్స్, ప్రధాన ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి):**
పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయాల్లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కమిషనర్ అంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ జగన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షుజూ అందజేసిన సర్పంచ్ సువర్ణ



**కనగల్లు, ఆగస్టు 15 (జనం సాక్షి)**
మండలంలోని రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ అందుగుల సువర్ణ వెంకటేశం సొంత డబ్బులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా షూ జూ, అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సువర్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభిస్తుందని గ్రామస్తులు ప్రైవేటు పాఠశాలకు తమ పిల్లలను పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుపించే విధంగా ప్రతి ఒక్కరు కృషిచేసి ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని తెలిపారు.

## వాడవాడల రెపరెపలాడిన మువెన్నెల జెండా..

**కనగల్లు, ఆగస్టు 15 (జనం సాక్షి)**
భారత 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు విద్యాసంస్థలలో, గ్రామ సచివాలయాలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదులను దశల వారి పోరాటాలను నిర్వహించి బ్రిటిష్ పాలకుల చేతులు బంధీగా ఉన్న భరతమాత సంఖ్యలక విముక్తి కలిగించిన రోజే ఆగస్టు 15వ దినమని అందుకే కులాలకు మతాలకతీతంగా 15వ తారీఖున స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొని ప్రతి వాడలో మువెన్నెల జెండాలు ఎగరవేయడం జరుగుతుందని పేర్కొన్నారు జెండా ఎగరవేసి అనంతరం వందేమాతరం, జనగణమన జాతీయ గీతాలాపన చేసి స్వాతంత్ర సమరయోధులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏ . జితేందర్ తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో ఏ వేద రక్షిత, ఎస్సై కే రాజీవ్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ ఎం పార్వతమ్మ ఎంఈఓ పద్మ, ఏపి ఎం మహేశ్వర రావు, వీఆర్ఏ . ఈ,రామకృష్ణ సొసైటీ చైర్మన్ డి శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ గోలి జగాల్ రెడ్డి వైస్ చైర్మన్ సింగం మల్లేష్, డాక్టర్ రామకృష్ణ డాక్టర్ బాబు, సబ్ ఇంజనీర్ సుధాకర్ ఆర్ఐలు సునీత, మర్రి యాదగిరి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది ఆయా కార్యక్రమాలలో పాల్గొన్నారు.





## అడ్డగూడూరులో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**అడ్డగూడూర్/ఆగస్టు 15(జనంసాక్షి )**
స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో విద్యార్థులు వీధులలో ర్యాలీ నిర్వహించి జాతీయ గీతాన్ని ఆలపించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకరయ్య, పోలీస్ స్టేషన్ లో ఎస్సై వెంకటరెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో పాండురంగ చారి,సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, బిఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లింగాల నర్సిరెడ్డి, బిజెపి పార్టీ కార్యాలయంలో ననుబోతు సైదులు, గోవిందపురం సెయింట్ విన్సెంట్ పల్లోటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సెల్వి, మరియు అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయంలో జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు యువజన సంఘాల నాయకులు ,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## అత్యవసర సేవలు ఉత్తమ ప్రతిభ 108 సిఇబ్బందికి ఉత్తమ ఉద్యోగి అవార్డులు

**మోత్కూరు ఆగస్టు 15 (జనంసాక్షి)**
మోత్కూరు, మండలానికి చెందిన భాస్కర్,సోమేశ్వరులకు 108 అంబులెన్స్ సేవల్లో అత్యవసర సమయాల్లో మెరుగైన సేవలు అందించినందుకు మెడికల్ టెక్నీషియన్ తోట భాస్కర్‌కు, పైలట్ లాదినేని సోమేశ్వర్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డులు లభించాయి. శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడంలో 108 సిబ్బంది చేస్తున్న సేవలను అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, 108 జిల్లా ఇన్‌చార్జి కోఆర్డినేటర్ ధూపాటి మహేష్‌కుమార్ అవార్డు అందుకున్న వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రతిభకు గుర్తింపు, ఉత్తమ తహసిల్దార్ అవార్డు గ్రహీత పి శ్రీనివాసరావు

**నూతనకల్ ఆగస్టు15 (జనంసాక్షి)**
నూతనకల్, మద్దిరాల మండలాలలో నిజాం నిరంకుశ పాలనలో జమీందారీ జాగిర్దారి పెత్తందారుల ఆధీనంలో ఉన్న సీలింగ్ భూములకు రక్షణ కల్పించి కబ్జాలో ఉన్న రైతులకు భూముల పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఈ సీలింగు భూములను జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద రీ సర్వే ప్రక్రియ ద్వారా సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించగా జిల్లా కలెక్టర్ గారి పూర్తి సహకారంతో 15 గ్రామాలలో రీ సర్వే భూముల ప్రక్రియను వేగవంతంగా విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను నూతనకల్ తహసిల్దార్ పి శ్రీనివాసరావు కు దక్కిన గౌరవం,80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఉత్తమ తహసిల్దార్ అవార్డును కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా అందుకున్నారు. వారి సేవా,ప్రతిభకు తగిన గుర్తింపు దక్కిన దని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అందరూ అధికారులను సమన్వయం చేసుకుంటూ మండలానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన ఆయనకు మండల ప్రజలు అధికారులు అభినందనలు తెలిపారు.





## నాగార్జునసాగర్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నాగార్జునసాగర్ ఆగస్టు 15 ( జనంసాక్షి )**
నాగార్జునసాగర్ లో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నందికొండ మున్సిపాలిటీ కార్యాలయనికి ముఖ్య అతిథి గా హాజరై నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలొ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకానికి వందనం చేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించి 80 సంవత్సరాల కాలంలో భారతదేశం అభివృద్ధి, సంక్షేమం దిశగా అనేక రంగాల్లో ముందుకు సాగిందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజుల్లో మాత్రమే కాకుండా ప్రతిరోజూ జాతీయ గీతాన్ని ఆలపించేలా భావితరాలను ప్రోత్సహించాలని సూచించారు. దేశం యొక్క గొప్పతనం, స్వాతంత్ర్య విలువలు, దేశభక్తి భావాలను భవిష్యత్ తరాలకు అందించాలని ఎమ్మెల్యే కోరారు. నందికొండ మున్సిపాలిటీ లొ పలు వార్డులలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుద్ధవనంలోను 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ స్పెషల్ ఆఫీసర్ మల్లేపల్లి లక్ష్మయ్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో వియత్నాం, థాయిలాండ్కు చెందిన బౌద్ధ భిక్షువులు, ఈవో శాసనం, థాయిలాండ్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటారు. అలాగే నాగార్జునసాగర్ విజయపూరి టౌన్ పోలీస్ స్టేషన్ లొ సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ కే సతీష్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ స్వర్ణ మానస సుమన్, వైస్ ఛైర్మన్ గొడవర్తి రాజా ప్రసాద్, కౌన్సిలర్లు,కో అప్షన్ నెంబర్స్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు,స్టేషన్ సిబ్బంది, మున్సిపాలిటీ ప్రజలు పాల్గొన్నారు.

## తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

**ఆత్మకూరు (ఎం) జనం సాక్షి ఆగస్టు (15)**
మండలం లో ని పల్లెర్ల గ్రామంలో 80 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా తరుణ్ పౌండేషన్ చైర్మన్ గుర్రం నరసింహ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేయడం జరిగింది. మబ్బు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తరుణ్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రం నరసింహ మాట్లాడుతూ ఎంతోమంది స్వతంత్ర సమరయోధుల త్యాగాలు పోరాటాల ఫలితంగానే దేశానికి స్వతంత్రం లభించింది అన్నారు దేశం కోసం ప్రాణా త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని సూచించారు విద్యార్థుల్లో దేశభక్తి జాతీయ సమైక్యత భావలను పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్, మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేంద్ర గుప్తా, ఉప సర్పంచ్ సారయ్య ,వార్డ్ మెంబర్స్, ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







## చిన్నకాపర్తిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బియ్యమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ**

**విద్యార్థులకు ప్లేట్లు, టిఫిన్ బాక్సుల పంపిణీ**

**చిట్యాల ఆగస్టు 15 ( జనంసాక్షి):** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామం 1వ వార్డులో ఫాతిమా జహంగీర్ ఇంటి వద్ద బియ్యమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు వార్డు సభ్యురాలు ఫాతిమా బేగం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందని, అప్పటి నుంచి ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఎస్సీ కాలనీ పాఠశాలల్లో సుమారు రూ.20 వేల విలువైన భోజన ప్లేట్లు, టిఫిన్ బాక్సులు విద్యార్థులకు అందజేశారు. అలాగే ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.కార్యక్రమంలో ఎంఈఓ సైదా నాయక్, అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, రఘు, మామిడి రాములు, మామిడి విష్ణు, మామిడి గణేష్, మామిడి వెంకన్న, పాకాల బాలస్వామి, మామిడి స్వామి, మహమ్మద్ ఆసిఫ్, మహమ్మద్ అజీం, మహమ్మద్ ఇమ్ము, రాజశేఖర్, సర్పంచ్ ఆవుల సుందరయ్య, స్వామి, బొమ్మ యాదయ్య, ఉపసర్పంచ్ లావణ్య రఘు, మున్నావు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేత

**హాలియా, ఆగస్టు 15 జనం సాక్షి :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హాలియా పురపాలక సంఘంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను సత్కరించారు.



పురపాలక సంఘంలో ఉత్తమ ఉద్యోగులుగా పి. రవికుమార్, పర్యావరణ ఇంజనీర్, ఎం.డి. ఖలీల్, పారిశుద్ధ్య పరిశీలకుడు (ఇన్‌చార్జి)లను ఎంపిక చేసి ప్రశంస పత్రాలను అందజేశారు.నల్గొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వారికి ప్రశంస పత్రాలు అందజేశారు.పురపాలక సంఘ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, స్వచ్ఛత కార్యక్రమాల అమలులో వారు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ ప్రశంస పత్రాలను అందించినట్లు అధికారులు తెలిపారు. ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంస పత్రాలు అందుకున్న పి. రవికుమార్, ఎం.డి. ఖలీల్‌ను పురపాలక అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారు మరింత అంకిత భావంతో ప్రజలకు సేవలందించేందుకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.



## మర్రిగూడలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మర్రిగూడ, ఆగస్టు 15 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రజాసేవ విలువలను వివరించారు. రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, అధికారులు తదితరులు వేడుకల్లో పాల్గొని దేశానికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్

## మోత్కూర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మోత్కూరు ఆగస్టు 15 (జనంసాక్షి)** మోత్కూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో జ్యోతి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో జ్యోతి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. దేశ, సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం, పట్టణ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. యువత దేశాభివృద్ధిలో భాగస్వాములై, జాతీయ సమైక్యతను కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ముఖ్య నాయకులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కొండమల్లేపల్లి, ఆగస్టు 15( జనంసాక్షి):** జాతీయ జెండా దేశభక్తికి, జాతీయ ఐక్యతకు ప్రతీక అని ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీముద్దీన్ అన్నారు. ఈద్గా కాంప్లెక్స్ కార్యాలయం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ అజీముద్దీన్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాల ఫలితంగానే మనకు స్వేచ్ఛా భారతదేశం లభించిందని దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ఐక్యత, సమానత్వం, సోదరభావంతో సమాజం ముందుకు సాగాలని, దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని.. ముఖ్యంగా యువత దేశ విద్య, ఉపాధి, సాంకేతికతతో పాటు సామాజిక సేవా రంగాల్లో ముందుండాలని అన్నారు. విభిన్న వర్గాల జాతులు ఉన్న మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వం తరహా దేశ రక్షణ కోసం ఏకమవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు ఎండి షబ్బీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఇలియాస్ పటేల్, మాజీ వైస్ చైర్మన్ ఎండి రహత్ అలీ, సయ్యద్ మాజీద్ మౌలానా, ఎండి ఖదీర్ (సాలార్) ఎండి సలీం, సయ్యద్ దస్తగీర్, ఎస్ కే ఇలియాస్ బాబా, కౌన్సిలర్ ఎస్ కె నవీద్, ఎండి షబ్బీర్, ఎండి ముజీబ్, సయ్యద్ న్యామత్ షా, ఎండి షకీల్, ఎండి హమీద్, ఎండి సులేమాన్, గయాసోద్దీన్, అలీ మొద్దీన్, ఎండి షరీఫ్, ఎండి అజ్మత్, మోయిన్ పాషా, ఎండి జాకీర్, ఎండి మంజూర్, ఇక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**సూర్యప్రభ ఆగ్రో ఫార్మ్స్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నపాక శ్రీనివాస్**



**రామన్నపేట, ఆగస్టు 15 (జనంసాక్షి):** విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించడంతో పాటు తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని సూర్యప్రభ ఆగ్రో ఫార్మ్స్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నపాక పద్మావతి శ్రీనివాస్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నగదు ప్రోత్సాహకం అందజేశారు.గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులను శాలువాతో సన్మానించి మెమొంటోలతో పాటు మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి 5000 రూపాయలు, రెండవ ర్యాంకు విద్యార్థికి 3000 రూపాయలు, తృతీయ ర్యాంకు సాధించిన విద్యార్థికి 2000 రూపాయలు నగదు సూర్యప్రభ ఆగ్రో ఫార్మ్స్ చైర్మన్ పద్మావతి శ్రీనివాస్ ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు.విద్యార్థులు అమూల్యమైన సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే. చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వాడవాడనా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**ఆత్మకూర్ (ఎం) జనం సాక్షి** మండలం లో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లో ని అన్ని ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాల్లో పాఠశాలలో జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల కు నిర్వహించిన విద్యార్థుల క్రీడల పోటీలలో గెలిపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



భారతదేశ 80వ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ త్యాగమూర్తుల త్యాగాలను స్మరించుకుంటూ కొండమల్లేపల్లి మండల కేంద్రంలోనితహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నరేందర్ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. వారివెంటఆర్ఐ శ్రీనివాస్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**



## గుర్రంపోడు మహిళలకు సర్కార్ కానుక..

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**గుర్రంపోడు: ఆగస్టు 15 (జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శనివారం నల్గొండ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండలానికి చెందిన మహిళా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను గౌరవ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే జేవీ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, గుర్రంపోడు తహసీల్దార్ కరుణశ్రీ చేతుల మీదుగా అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటోందని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులు అందడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు.గుర్రంపోడు మండలానికి చెందిన మహిళా లబ్ధిదారులు నల్గొండ కలెక్టరేట్‌లో తమ చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలను గుర్తించి వారికి సంక్షేమ ఫలాలు అందించేందుకు చేపడుతున్న చర్యలను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గుర్రంపోడు మండలానికి చెందిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత పారదర్శకంగా, సులభంగా అందుతాయని అధికారులు తెలిపారు.



## బ్రిలియంట్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు (ఎం) జనం సాక్షి ఆగస్టు (15)**

మండల కేంద్రంలో ని బ్రిలియంట్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్,స్కూల్ ఛైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజ్ హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకుని చదువులోనూ, క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం, అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,యాదగిరి,రజిత, వైష్ణవి, విజయ, మెహరాజ్, అశ్విని, లావణ్య, మౌనిక, గౌతమి, భవాని, అఖిల, అనుష, ఉమ, సిందూజ,విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**సూర్యాపేట మున్సిపల్ వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ కమిషనర్ హనుమంతరెడ్డి**

## మూసీ ప్రక్షాళనకు డీపీఆర్ ప్రకటించాలి

### 31న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాకు తరలిరావాలి

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 15 (జనం సాక్షి):**



యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం తక్షణమే డీపీఆర్ ప్రకటించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. శనివారం భూదాన్ పోచంపల్లిలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి జలాలను మూసీ పరిధిలోని కాలువలు, చెరువులకు అనుసంధానం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కాలువలను పూర్తి చేయాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 29 నుంచి 31 వరకు చేపట్టే పాదయాత్రలో, 31న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

చిట్యాల (క్రైమ్ **జనంసాక్షి):**

చిట్యాల పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో విజయ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జెల్లా పాండు, పోలీస్ స్టేషన్ నందు సిఐ సురేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గురులింగం, ఎస్సై వెంకట్ రెడ్డి,డిప్యూటీ ఎమ్మార్వో విజయ, ఆర్ఐ జానీ షరీఫ్, అదనపు ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం సూపర్ మనోహర్, కౌన్సిలర్స్ కో ఆప్షన్ సభ్యులు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# స్థానిక వ్యాపారుల దుకాణాలను ఆదరించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**

స్థానిక వ్యాపారుల దుకాణాలను ఆదరించాలని, వారి వద్దనే అవసరమైన సరుకులను, వస్త్రాలను కొనుగోలు చేయాలని పట్టణ కాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు.శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అసోసియేషన్ భవనం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.సంప్రదాయబద్ధంగా వస్తున్నటువంటి వ్యాపారాలను చాలామంది వదులుకోలేక పెట్టుబడులు పెట్టి నలుగురికి ఉపాధి కల్పిస్తూ వ్యాపారాలు చేస్తున్నారని,వారికి పట్టణ ప్రజలు అండగా నిలవాలని కోరారు.మనకు అవసరమైన వస్త్రాలను పండగల సమయంలో కొనుగోలు చేసి స్థానిక వ్యాపారులకు ఉపాధి కల్పించాలని అన్నారు.స్థానిక వ్యాపారులు అనేక సామాజిక సేవా కార్యక్రమాలకు అండగా నిలుస్తున్నారని, కాబట్టి మనం కూడా వారికి అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్, జిల్లా కార్యదర్శి మొరిశెట్టి కోటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి సింగిరికొండ రవీందర్, కర్నాటి సురేందర్, ఈగ వెంకటేశ్వర్లు, కోమలి యాదగిరి, అనంతుల రాజా, పిఆర్వో పాపని యాదిగిరి, తేలుకుంట్ల వెంకన్న,గుంటి మధుసూదన్, ఎలగందుల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



## పశువుల దొంగతనం ఇద్దరు నిందితుల అరెస్ట్

నూతనకల్ ఆగస్టు 15(జనంసాక్షి)

నూతనకల్ మండలం మిర్యాల గ్రామ శివారులో రైతు వేల్పుల అవిలయ్య కు చెందిన వ్యవసాయ భూమిలోని పశువుల కొట్టం నుంచి 31.07. 2026 రాత్రి రెండు బర్రెలు, రెండు బర్రె దూడలు దొంగతనానికి గురైనాయి.ఈ ఘటనపై నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో 14.08.2026 రాత్రి దిర్శనపల్లి ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన అశోక్ లైలాండ్ వాహనం నం.టీజి 04టీ4056 ను ఆపి అందులో ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలోని వారు ఖమ్మం జిల్లా కొనిజర్ల గ్రామానికి చెందిన గూగులోతు ప్రసాద్, బానోతు నాగు గా గుర్తించబడ్డారు.వీరు మిర్యాల గ్రామంతో పాటు మరిపెడ బంగ్లా, తిరుమలాయ పాలెం, మద్దిరాల మండలం కుకడం గ్రామాల్లో రాత్రి సమయంలో పశువుల కొట్టాల్లో ఎవరూ లేని సమయాన్ని గమనించి పశువులను దొంగిలించి, వాహనంలో తరలించి నల్లగొండ పశువుల సంతలో గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయించినట్లు విచారణలో వెల్లడైంది.నిందితుల వద్ద నుండి ఒక అశోక్ లేలాండ్ వాహనం, రెండు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం న్యాయస్థానంలో హాజరు పరిచారు.రైతులు తమ పశువులను రాత్రి వేళల్లో సురక్షితంగా ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై నాగరాజు సూచించారు.



# నీళ్ల సీసాలో యాసిడ్.. రోగి ప్రాణాలతో చెలగాటం!

**◆మంచినీటికి బదులు యాసిడ్.. మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో కలకలం**

**◆ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**మర్రిగూడ, ఆగస్టు 15 (జనం సాక్షి)**
ప్రజలకు వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం తీవ్ర కలకలం రేపింది. మంచినీటికి బదులుగా యాసిడ్ ఉన్న సీసాను రోగికి అందించడంతో అతను అస్వస్థతకు గురైన ఘటన నల్లగొండ జిల్లా మర్రిగూడ సామాజిక ఆరోగ్య కేంద్రంలో చోటుచేసుకుంది.
మండల కేంద్రానికి చెందిన కుంపట్ల చంద్రయ్య కడుపునొప్పితో చికిత్స కోసం మర్రిగూడ సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాడు. వైద్యులు సూచించిన మందులు వేసుకునేందుకు మంచినీరు కావాలని ఆసుపత్రి సిబ్బందిని కోరినట్లు బాధితుడు తెలిపాడు. అయితే సిబ్బంది పొరపాటున యాసిడ్ ఉన్న సీసాను తనకు అందించారని, అది మంచినీరుగా భావించి తాగిన వెంటనే తీవ్ర నొప్పితో బాధపడినట్లు చంద్రయ్య ఆరోపించాడు.పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు చంద్రయ్యను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా, ఘటన అనంతరం ఆసుపత్రి సిబ్బంది విషయాన్ని కప్పిపుచ్చేందుకు ప్రయత్నించారని బాధితుడు ఆరోపించాడు. అయితే ఈ ఆరోపణలపై ఆసుపత్రి అధికారులు అధికారికంగా స్పందించాల్సి ఉంది.
రోగులకు వైద్యం అందించే ఆసుపత్రిలో మందులు, నీరు, రసాయనాల నిర్వహణలో ఇంతటి నిర్లక్ష్యం ఎలా చోటుచేసుకుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. యాసిడ్ ఉన్న సీసా రోగులకు అందుబాటులోకి ఎలా వచ్చింది? దానిపై ఎలాంటి గుర్తులు లేకపోయాయా? సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉంది.
ఈ ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని, బాధ్యులుగా తేలిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో పేదలకు సంక్షేమ పథకాల భరోసా..!

- **ఖమ్మం జిల్లాలో 62 వేల కొత్త రేషన్ కార్డులు..**
- **సుమారు 2 లక్షల మందికి ప్రయోజనం 1.06 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ**
- **ప్రజా ప్రభుత్వంలో ప్రతి రూపాయి పేద కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలకే**
- **రేషన్ కార్డుతో ఆరోగ్యశ్రీ, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు**
- **స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క..**



**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ఆగస్టు 15 (జనం సాక్షి)**
స్మార్ట్ రేషన్ కార్డులతో పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల భరోసా లభిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం ఐడీఓసీ సమావేశ మందిరంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. బ్రిటిష్ పాలనలో శతాబ్దాల పాటు బానిసలుగా జీవించిన భారతీయులు స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాటాలు చేశారని , 1885లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆవిర్భవించిన అనంతరం బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో పోరాట యోధులు ప్రాణత్యాగం చేశారని, మరెందరో దశాబ్దాల పాటు జైళ్లలో గడిపారని గుర్తు చేశారు. వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భవించిందని, ప్రజలు తమ ప్రభుత్వాలను తామే ఎన్నుకుంటూ స్వేచ్ఛగా జీవించే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ప్రజాప్రభుత్వం రాష్ట్రంలోని పౌరులకు రేషన్ కార్డుల ద్వారా కొత్తగా అదనంగా డిజిటల్ కార్డులను అందజేసి ఎటువంటి ఆహార కొరత లేకుండా ప్రజలకందరికీ అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 1,06,28,092 కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తున్నామని, 3.42 కోట్లకు పైగా లబ్ధిదారులకు నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మార్కెట్‌లో కిలో సన్నబియ్యం ధర రూ.55 వరకు ఉన్నప్పటికీ పూర్తి ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ పేదలకు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కేవలం దొడ్డు బియ్యం మాత్రమే పంపిణీ చేశారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి కొత్త లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు.రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా పేద కుటుంబాలకు అన్ని సంక్షేమ పథకాలకు అర్హత కల్పించే ముఖ్యమైన ఆధారమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని, కొత్త రేషన్ కార్డు పొందిన కుటుంబాలు కూడా ఆరోగ్యశ్రీ ప్రయోజనం పొందుతాయని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చన్నారు.ప్రజా ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, ప్రభుత్వంలోని ప్రతి రూపాయిని పేద కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు వినియోగిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇప్పటివరకు ఆర్టీసీకి రూ.10,700 కోట్లు చెల్లించామని తెలిపారు.మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని చెప్పారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలకు ఇందిరమ్మ చీరలు, పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో 62 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సుమారు 2 లక్షల మందికి ప్రయోజనం కల్పించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 4,72,267 రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. సన్నబియ్యం పంపిణీ విజయవంతంగా కొనసాగుతోందని,ప్రస్తుతం ప్రతి కుటుంబానికి నెలకు సుమారు రూ.2,500 నుంచి రూ.3,000 వరకు ఆదా అవుతోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఉప ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# హరిషిత్ వైద్యానికి ఏడు లక్షల ఎల్ ఓ సి

## అండగా నిలిచిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి, ఆగస్టు 15 (జనం సాక్షి)**
ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న నిరుపేద కుటుంబానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అండగా నిలిచారు. భువనగిరి మండలం కేసారం గ్రామానికి చెందిన గౌరారం నాగరాజు కుమారుడు హరిషిత్ వైద్య చికిత్స కోసం ప్రభుత్వం ద్వారా రూ.7 లక్షల విలువైన ఒూఅ (ఒవబిబివతీ నీట అతీవటతిబి) మంజూరు చేయించి, దాని పత్రాలను కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.
హరిషిత్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం కుటుంబ సభ్యులు చేసిన విజ్ఞప్తికి ఎమ్మెల్యే స్పందించి, ప్రభుత్వం ద్వారా ఒూఅ మంజూరు చేయించేందుకు చొరవ తీసుకున్నారు. దీంతో ఖరీదైన వైద్య చికిత్సకు ఆర్థిక భారం కొంత మేర తగ్గనుంది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్స విషయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అత్యవసర వైద్య సహాయం అవసరమైన వారికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి: ఎస్సై శ్రీకాంత్ గౌడ్

## నవసమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేద్దాం



**గరిడేపల్లి, ఆగస్టు 15 (జనం సాక్షి):**
దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా మెలగాలని గరిడేపల్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. గరిడేపల్లి మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ లో శుక్రవారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటా లకు నివాళులు అర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ సిబ్బంది అందరూ కృషి చేస్తున్నామని అదేవిధంగా మండల ప్రజలు కూడా చట్టాలను గౌరవించి బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. మన దేశ భవిష్యత్తు కోసం అందరం కలిసి పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**గరిడేపల్లి, ఆగస్టు 15(జనం సాక్షి):**
స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని గరిడేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన తలసేమియా సికిల్ సెల్ సొసైటీ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 60 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గరిడేపల్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో యూత్ నిర్వహిస్తున్న ఈ రక్తదాన శిబిరం అభినందనీయమని అన్నారు. యువత ఇలాగే మంచి ఆలోచనలతో ముందుకు వెళ్లాలని సమాజానికి సేవ చేయడమే నిజమైన దేశభక్తి అని పేర్కొన్నారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ రక్తదానం చేసిన దాతలకు గ్రామ పెద్దలకు యువతకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్లు బండ నర్సిరెడ్డి, పెండెం ముత్యాలు గౌడ్, ఉప సర్పంచ్ మాతంగి సంజీవ, బీఆర్ఎస్ నాయకులు రాపోల్ నవీన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యూత్ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు

ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. అలాగే లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఉచిత కుట్టు మిషన్లు, వికలాంగుల రవాణా సౌకర్యార్థం ఎలక్ట్రికల్ త్రిచక్ర వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, నియోజకవర్గ ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే మన ప్రభుత్వ ధ్యేయమన్నారు. అశ్వారావుపేట నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## అర్ధ సంవత్సరం గడిచినా పాత యూనిఫామేనా!?

విద్యార్థుల వివరాలు, కొలతలను సకాలంలో సేకరించి యూనిఫాంలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

**పేద విద్యార్థులపై చిన్నచూపు తగదు**

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులే చదువుతున్నారని, వారికి ఉచిత యూనిఫాం అందించడం ప్రభుత్వ బాధ్యత అని తల్లిదండ్రులు అంటున్నారు. విద్యా సంవత్సరం సగం దాటుతున్నా యూనిఫాంలు అందకపోవడం పట్ల పలు విద్యార్థి, కార్మిక సంఘాల నాయకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి యూనిఫాంల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, అన్నపురెడ్డిపల్లి మండలంతో పాటు అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కొత్త యూనిఫాంలను త్వరితగతిన అందించాలని తల్లిదండ్రులు, మండల ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం



ప్రాజెక్టులతో కొత్త ఆయకట్టును అభివృద్ధి చేస్తున్నామని, సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 1,38,790 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. ఖమ్మం నగరంలో మున్నేరు వరదల నియంత్రణకు రూ.525.36 కోట్లతో రక్షణ గోడ నిర్మిస్తున్నామని చెప్పారు.మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, వడ్డీలేని రుణాలతో పాటు మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 2,45,213 మంది లబ్ధిదారులకు రూ.500కే గ్యాస్ సిలిండర్లు, 2,49,454 కుటుంబాలకు గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం తొలి విడతలో జిల్లాకు 16,243 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 10,396 ఇళ్లు పూర్తయ్యాయని, లబ్ధిదారులకు రూ.454.97 కోట్ల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. గ్రామీణ ఉపాధి, తాగునీరు, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ కొత్త ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, క్రీడలు, పర్యాటక రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఖమ్మం ఖిల్లా, పాలేరు సరస్సు, నేలకొండపల్లి బౌద్ధ స్తూపం తదితర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించినట్లు చెప్పారు.స్వాతంత్ర్య సమరయోధులు అందించిన స్వేచ్ఛను కాపాడుకోవడం, రాజ్యాంగ విలువలను గౌరవించడం, సామాజిక సామరస్యాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని భట్టి విక్రమార్క అన్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించగా, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శాఖల శకటాలు ఆకట్టుకున్నాయి. విశిష్ట సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

## తుర్కపల్లి మండలంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



తుర్కపల్లి ,ఆగస్టు 15 (జనం సాక్షి) తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శనివారం 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సోముల వెంకటేశం ,పోలీస్ స్టేషన్లో ఎస్సై శివకృష్ణ, పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్రారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా రెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏ ఈ బిక్షపతి ,ఎం ఆర్ సి కార్యాలయంలో ఎంఈఓ మంజుషారాణి ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో శ్రీ ఉమా, స్వయం సహాయక సంఘాల కార్యాలయంలో ఏటీఎం రమణ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, బిజెపి మండల పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, పడాలా ముత్యాలు మెమోరియల్ హైస్కూల్లో కరస్పాండెంట్స్ పడాల శ్రీనివాస్ ,అక్షర పాఠశాలలో కరస్పాండెంట్స్ జంగిటి శ్రీనివాస్, రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఎస్ ఓ అనిత, అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ కల్పన, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## గ్రామ పరిపాలన అధ్యక్షుడు వెంకన్న ఉపాధ్యక్షుడు రవి కి ఘనంగా సన్మానం తాసిల్దార్ సరోజ పావని

**మాడుగులపల్లి ఆగస్టు 15( జనం సాక్షి):** మండల కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని గ్రామ పరిపాలన నూతన అధ్యక్షులుగా ముసుకు వెంకన్న గ్రామ పరిపాలన ఉపాధ్యక్షులుగా తక్కెళ్ళ రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం తాసిల్దార్ సరోజ పావని డిప్యూటీ తాసిల్దార్ కత్తుల సైదులు నూతన అధ్యక్షుడు ముసుకు వెంకన్న ఉపాధ్యక్షుడు రవి కు శాలువా కప్పి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు సత్యనారాయణ,శ్యామ్, గ్రామ పరిపాలన అధికారులు మాజీ అధ్యక్షులు వడ్డె రామారావు, పెదమం శ్రీనివాస్, చింత ప్రశాంత్ కుమార్, ఇంద్రపల్లి ప్రశాంత్, జాకటి ఇసాక్, సోమగాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కృషి విజ్ఞాన కేంద్రం సేవలపై కలెక్టర్‌కు వివరణ

**గరిడేపల్లి, ఆగస్టు 15 (జనం సాక్షి):** రైతుల సంక్షేమం కోసం కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కి కెవికె అధికారులు వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డా. స్నేహలత, బోర్డు డైరెక్టర్ గంట లక్ష్మీ గురువారం కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు, వివిధ రకాల మొక్కలు, జీవ ఎరువులు, వర్మీకంపోస్ట్, సేంద్రియ వ్యవసాయ ఇన్‌పుట్స్‌ను సరఫరా చేస్తున్నామని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలు క్షేత్ర ప్రదర్శనల ద్వారా ఆధునిక సాంకేతికత సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై నిరంతరం సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తున్నామన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు వెర్మీకంపోస్ట్ జీవ ఎరువుల వినియోగాన్ని పెంచాలని రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కలెక్టర్ సూచించారు. కెవికె సేవలను మరింత విస్తరించి నూతన సాంకేతికతలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి రైతుల ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కెవికె గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జీ డి. నరేష్, శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్, ఎ.కిరణ్, స్టెనోగ్రాఫర్ ఎం. సైదులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు తాసిల్దార్ సరోజ పావని



**మాడుగులపల్లి ఆగస్టు 15( జనం సాక్షి):** మండల కేంద్రంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సరోజ పావని చేతుల మీదుగా జెండావిష్కరణ చేసి మాట్లాడారు అనంతరం పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ పంగా సురేష్ యాదవ్ జెండావిష్కరణ చేశారు మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి గోదేశి వంశీధర్ జండా ఆవిష్కరణ చేశారు వ్యవసాయ కార్యాలయంలో శివరాంకుమార్ పశువుల వైద్య శాలలో వినయ్ కుమార్, మాడుగుల పల్లి గ్రామపంచాయతీ భవనం లో సర్పంచి ఆరూరి నరేష్, జెండావిష్కరణ చేశారు అనంతరం మండల పరిధిలోని పలు గ్రామాలలో జెండా విష్కరణ అంగన్వాడి కేంద్రా లలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిం చారు తాసిల్దార్ కార్యాలయంలో గ్రామ పరి పాలన అధికారులు పాల్గొన్నారు అదేవిధంగా నూతన గ్రామ పరిపాలన అధ్యక్షులుగా వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం తాసిల్దార్ సరోజ పావని అధ్యక్షులు వెంకన్నకు శాలువా కప్పి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కత్తుల సైదులు ఆర్ ఐ లు సత్యనారాయణ, శ్యామ్, సంగీత, నితిన్ పోలీస్ సిబ్బంది పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.